# ట్రాక్టర్‌నగర్ అభివృద్ధికి చర్యలు చేపడతాం

- జిల్లా యంత్రాంగం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తాం
- గార్లదిన్నె వద్దనున్న ట్రాక్టర్ నగర్‌ను సమగ్రంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్



◆ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, ఫిబ్రవరి 28 నవభూమి :**ట్రాక్టర్ నగర్ అభివృద్ధికి చర్యలు చేపడతామని, ఇందుకు జిల్లా యంత్రాంగం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, పేర్కొన్నారు. శుక్రవారం గార్లదిన్నె మండల కేంద్రం పరిధిలోగల దక్షిణ క్షేత్ర వ్యవసాయ యంత్రముల శిక్షణ పరీక్షణ సంస్థ (ట్రాక్టర్ నగర్)ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ముందుగా ట్రాక్టర్ నగర్ లో కంట్రోల్ రూమ్, టెస్ట్ ల్యాబ్, పరీక్షణ కేంద్రం, వాల్యూ ఎడిషన్ ల్యాబ్, ప్రాసెసింగ్ ల్యాబ్, పవర్ పిల్లర్ ల్యాబ్, జనరల్ ఫ్రెండ్లీ ఎక్విప్మెంట్ ల్యాబ్, ఇంజన్ కట్ సెక్షన్ ల్యాబ్, తదితర విభాగాలను, ఫారంపాండ్ లను జిల్లా కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా శిక్షణ తీసుకుంటున్న విద్యార్థినీ విద్యార్థులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇక్కడ కోర్సులు పూర్తిచేసిన అనంతరం ఎలాంటి ఉద్యోగాలకు వెళ్లొచ్చు, మీరు ఏం చేద్దాం అనుకుంటున్నారు, ప్లేస్మెంట్ ఎక్కడ ఉంటుంది, రిక్రూట్మెంట్ వివరాలను ఆరా తీసి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు. అనంతరం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా దక్షిణ క్షేత్ర వ్యవసాయ యంత్రముల శిక్షణ , పరీక్షణ సంస్థ గురించిన మినిస్ట్రీయల్ యాక్టివిటీలను, శిక్షణ మరియు పరీక్షణలకు సంబంధించిన వివరాలు, ఇతర పూర్తి వివరాలను సంస్థ డైరెక్టర్ బిఎం.నాందేడ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు. ట్రాక్టర్ నగర్ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో జాతీయ స్థాయి సంస్థ అయిన దక్షిణ క్షేత్ర వ్యవసాయ యంత్రముల శిక్షణ మరియు పరీక్షణ సంస్థ (ట్రాక్టర్ నగర్) ఉండడం గర్వకారణంగా ఉందన్నారు. ఇక్కడ ఎంతో అనుభవం ఉన్న వ్యక్తి డైరెక్టర్ గా ఉన్నారన్నారు. ఇక్కడికి రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. భారతదేశ అభివృద్ధికి ఇలాంటి సంస్థలు ఎంతగానో ఉపయోగపడతాయని, ఇక్కడ మరింత అభివృద్ధి చేయడానికి ఆస్కారం ఉందన్నారు. ట్రాక్టర్ నగర్ అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ట్రాక్టర్ నగర్ లో ఇప్పటికే 25 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ఇక్కడ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటుకు అవసరమైన సౌకర్యాలు ఉన్నాయని, అందుకు అవసరమైన క్లాస్ రూమ్, ల్యాబ్, ఎక్విప్మెంట్ ఉన్నాయని, పీఎం కౌశల్ వికాస్ యోజన కింద శిక్షణ కార్యక్రమాలు అందించేలా చూడాలన్నారు. ట్రాక్టర్ నగర్ ద్వారా ప్రజలకు అవసరమైన శిక్షణ, అవగాహన కల్పించాలన్నారు. ఈ సంస్థకు మండల తహసిల్దార్, వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు ఎలాంటి సహాయ సహకారం కావాలన్నా అందించాలని ఆదేశించారు. అంతకుముందు శాలువా కప్పి, మెమెంటో అందించి జిల్లా కలెక్టర్ ను డైరెక్టర్ సన్మానించారు. అలాగే జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా ఉద్యాన శాఖ డిడి, ఎడిఎ, ఏవోలను సన్మానించడం జరిగింది. అనంతరం ఏఐ అకడమిక్ లెవెల్ కోర్సు పూర్తి చేసిన విద్యార్థినీ విద్యార్థులకు సర్టిఫికెట్లను జిల్లా కలెక్టర్ అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, జిల్లా ఉద్యాన శాఖ డిడి నరసింహారావు, దక్షిణ క్షేత్ర వ్యవసాయ యంత్రముల శిక్షణ మరియు పరీక్షణ సంస్థ సీనియర్ అగ్రికల్చర్ ఇంజనీర్ విజయ్ కుమార్ బదియ, ట్రైనింగ్ హెడ్ జయంత్, ఏడిఏ రవికుమార్, సింగనమల తహసిల్దార్ మోహన్ కుమార్, వ్యవసాయాధికారులు బాల నాయక్, సోమశేఖర్, దక్షిణ క్షేత్ర వ్యవసాయ యంత్రముల శిక్షణ , పరీక్షణ సంస్థ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



బలివే వద్ద జనసేన పార్టీ కొఠారు ఆదిశేషు, లక్ష్మీ ఆధ్వర్యంలో భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు


నవభూమి

జిల్లా అనుబంధం

01 మార్చి ,2025 శనివారం | పేజీలు:12

www.epaper.navabhoomi.in


# ఎంపీ మహేష్‌కుమార్ కృషి ఫలించింది

- కొమిరేపల్లి జాతీయ రహదారి అడ్డ రోడ్డు వద్ద. ఫుట్ ఓవర్ బ్రిడ్జి మంజూరు
- గుండుగొలను వద్ద వంతెన నిర్మాణానికి రూ.4.50 కోట్లు విడుదల
- పూర్తయిన టెండర్ ప్రక్రియ.త్వరలో వంతెన నిర్మాణం పనులు ప్రారంభం





**ఏలూరు, (దెందులూరు) ఫిబ్రవరి 28:** ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చేసిన అవిరళ కృషి ఫలించింది. ఫుట్ ఓవర్ బ్రిడ్జి (ఎఫ్ఓబీ) నిర్మాణానికి అవసరమైన నిధులను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. రూ.4.50 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టే వంతెన నిర్మాణ పనులకు సంబంధించి అధికారులు ఇప్పటికే టెండర్ ప్రక్రియ పూర్తి చేశారు. ఫలితంగా దీర్ఘకాలికంగా నెలకొన్న సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. ఏలూరు జిల్లా గుండుగొలను సమీపంలోని గరుడ హొటల్ వద్ద జాతీయ రహదారికి (ఎన్.హెచ్ 16) ఒకవైపు నుంచి మరోవైపు వెళ్ళేందుకు అవకాశం లేకపోవడంతో తరచూ ఇక్కడ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. పలువురు మృత్యువాత పడగా మరికొందరు గాయాల పాలయ్యారు. ఏలూరు ఎంపీగా బాధ్యతలు చేపట్టిన పుట్టా మహేష్ కుమార్ దృష్టికి స్థానికులు ఈ సమస్యను తీసుకొచ్చారు. తక్షణం స్పందించిన ఎంపీ మహేష్ కుమార్ ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా చైర్మన్ సంతోష్ కుమార్ కి విజ్ఞప్తి చేశారు. పాదచారులు, ద్విచక్ర వాహన చోదకులు రాకపోకలు సాగించడానికి వీలుగా వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు కోరుతూ కేంద్రమంత్రిని స్వయంగా కలిసి ఎంపీ మహేష్ కుమార్ వినతిపత్రం చేశారు. ఇక్కడ నెలకొన్న సమస్య తీవ్రతను ఎంపీ మహేష్ కుమార్ కేంద్ర మంత్రికి వివరించారు. ఎంపీ మహేష్ కుమార్ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన కేంద్ర ప్రభుత్వం ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.4.50 కోట్లు మంజూరు చేసింది. దీంతో ఎన్.హెచ్ అధికారులు టెండర్ ప్రక్రియ పూర్తి చేసి వంతెన నిర్మాణ పనులను గుత్తేదారుకు అప్పగించారు. త్వరలోనే నిర్మాణ పనులు చేపట్టి 3 నుంచి 6 నెలల వ్యవధిలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు ఎన్.హెచ్ అధికారులు బదులిచ్చారు. సమస్యను విన్న వెంటనే స్పందించి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు రాబట్టేందుకు ఎంపీ పుట్టా మహేష్ చేసిన కృషి పట్ల ప్రజలు అభినందనల వర్షం కురిపిస్తున్నారు. గతంలో ఏ ఎంపీ చేయని విధంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఏలూరు పార్లమెంట్ పరిధిలో దీర్ఘకాలిక అభివృద్ధికి బాటలు వేస్తున్నారని ప్రజలు ప్రశంసిస్తున్నారు. ఎన్నో సంవత్సరాలుగా దెందులూరు మండలం కొమరేపల్లి అడ్డరోడ్ వద్ద రోడ్డు ప్రమాదాలు జరుగుతూ ఎంతో మంది మృత్యువాత పడుతున్న నేపథ్యంలో ఎంపి మహేష్ కుమార్ యాదవ్ పట్టుదలతో నిధులు మంజూరు చేయడంతో గ్రామస్తులు హర్షంవ్యక్తం చేస్తున్నారు.

## అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో స్కేటర్ క్రీడాకారిణి జెస్సిరాజ్‌కు ఘన సన్మానం

### ఇండియన్ ఒలంపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పద్మశ్రీ పి.టి.ఉష చేతులమీదుగా సత్కారం





**దెందులూరు ఫిబ్రవరి 28 :**చిన్న స్థాయిలోనే అత్యంత ప్రతిభతో క్రమశిక్షణతో నిరంతర సాధనతో దేశ అత్యున్నత ప్రధానమంత్రి రాష్ట్రపతి గవర్నర్ చేతుల మీదుగా ప్రధానమంత్రి బాల పురస్కార్ అవార్డు అందుకున్న అంతర్జాతీయ స్కేటర్ క్రీడాకారుని పలువురు ప్రముఖులు ఘనంగా సన్మానిస్తున్నారు. అమరావతి లోని ఎస్ ఆర్ ఎమ్ యనివర్సిటీలో ఊద్గం స్పోర్ట్స్ లో పద్మశ్రీ భారత దేశ పరుగుల రాణి రాజ్యసభ సభ్యురాలు మరియు ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీమతి పి.టి.ఉష , శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు శాప్ ఎండీ పీఎస్.గిరీషా పి.టి.ఉష భర్త వి.శ్రీనివాసన్ లో చేతుల మీదుగా దెందులూరు మండలం జోగన్నపాలెం గ్రామానికి చెందిన మాత్రపు రాధాకృష్ణ. రాధా దంపతుల కుమార్తె మాత్రపు జెసిరాజ్ ను యూనివర్సిటీ మేనేజ్మెంట్ గౌరవ అతిథిగా పిలిచి భారీ స్థాయిలో స్కేటర్ క్రీడాకారిణ జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన స్కేటర్ క్రీడాకారిని జెసి రాజును ఘనంగా శాలువా మెమొంటో తో ఘనంగా సత్కరించారు. పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ హామీలకు చిల్లు

### రాష్ట్ర బడ్జెట్‌పై వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి



**అనంతపురం, ఫిబ్రవరి 28 : నవభూమి** :రాష్ట్ర అసెంబ్లీలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన 2025%-%2026 వార్షిక బడ్జెట్ అంతా అంకెల గారడీఅని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. మరోసారి చంద్రబాబు తన మోసపూరిత నైజాన్ని చాటుకుంటూ సూపర్‌సిక్స్ హామీలకు 'చిల్లు' పెట్టారని తెలిపారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలను అమలు చేస్తామని చెబుతూనే బడ్జెట్‌లో కేటాయింపులు మాత్రం అరకొరగా చేశారన్నారు. ఈ రెండు పథకాల్లోనూ భారీగా లబ్ధిదారులను కోత పెట్టడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఆడబిడ్డ నిధి కింద 19 ఏళ్ల నుంచి 50 ఏళ్లలోపు మహిళలకు ప్రతి నెలా రూ.1500 ఇస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. బడ్జెట్‌లో నిధులు ఎందుకు కేటాయించలేదన్నారు. ప్రజలు ప్రశ్నిస్తారేమోనన్న భయంతో కంటితుడుపుగా బడ్జెట్‌లో కేటాయింపులు చేసినట్లు స్పష్టమవుతోందన్నారు. ఆర్థిక మంత్రి పయ్యావుల ప్రసంగం అంతా ఆత్మస్తుతి, పరనిందలా సాగిందని అన్నారు. చంద్రబాబు, లోకేష్‌ను పొగడడానికే ఆయన పరిమితం అయ్యారన్నారు. అధికారం కోసం ఎన్నికల ముందు ఓట్లు వేయించుకున్న చంద్రబాబు.. ఏరుదాటాక తెప్ప తగలేసిన చందాన వ్యవహరిస్తున్నారని అనంత వెంకటరామిరెడ్డి మండిపడ్డారు. ఏటా జాబ్ క్యాలెండర్ ప్రస్తావన చేయలేదని, బడ్జెట్‌లో నిరుద్యోగ భృతి ఊసే మరచిపోయారని మండిపడ్డారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే యోగం ఈ ఏడాది కూడా లేనట్టేనని ఎద్దేవా చేశారు. రైతులు, మహిళలు, యువత, ఉద్యోగస్తులకు బడ్జెట్‌లో తీవ్ర అన్యాయం జరిగిందని తెలిపారు. గత ఎన్నికల సమయంలో జగన్ కన్నా ఎక్కువ సంక్షేమం అందిస్తామని నమ్మించి ఓట్లేయించుకున్న చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లు చివరకు మేనిఫెస్టోలో పెట్టిన హామీలనే అమలు చేయలేని పరిస్థితికి వచ్చారని, ఇది పేదల వ్యతిరేక బడ్జెట్ అని అనంత వెంకటరామిరెడ్డి అన్నారు.

### బలివే వద్ద జనసేన పార్టీ కొఠారు ఆదిశేషు, లక్ష్మీ ఆధ్వర్యంలో

## భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు





**దెందులూరు ఫిబ్రవరి 28 :**మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏలూరు జిల్లాలో ప్రసిద్ధ శైవక్షేత్రం బలివే లో బలివే రామలింగేశ్వరస్వామి ఆలయానికి ప్రతీ ఏటా రాష్ట్ర నలుమూలల నుండి తరలివచ్చే లక్షలాది మంది భక్తులకు లిదెందులూరు నియోజకవర్గ జనసేన పార్టీ తరుపున దెందులూరు నియోజకవర్గ జనసేన నాయకులు కొఠారు ఆదిశేషు,కొఠారు లక్ష్మీ ఆధ్వర్యంలో ఆహార,పానీయాల పంపిణీలి ఏర్పాట్లు చేశారు.జనసేన నాయకులు కొఠారు ఆదిశేషు గారి ఆధ్వర్యంలో జనసైనికుల వాలంటీర్లు టీమ్ శివరాత్రి ముందురోజు సాయంత్రం నుండే బలివే చేరుకునిలి వాహనాల రాకపోకలకు అడ్డంకు ఏర్పడకుండా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వారు స్నాన ఘట్టాలకు చేరుకోవడంలో సహాయ పడుతూ,వృద్ధులను సురక్షితంగా ఆలయ దర్శనానికి చేరుకునే విధంగా,స్వచ్ఛందంగా జనసేన పార్టీ తరపున పలు సహాయక చర్యలు చేపట్టారు.శివరాత్రి రోజు జనసేన పార్టీ తరుపున లక్ష మందికి పైగా మంచినీటిని అందించారు, అంతే కాకుండా లివిజయరాయి శివార్లలో జనసేన ఏర్పాటుచేసిన ఆహార శిబిరంలో సుమారుగా 25,000 భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు. మూడవరోజు సైతం భక్తులు గల ఇబ్బందులు లేకుండా స్వామివారిని దర్శించుకుని ఇంటికి క్షేమంగా వెళ్లాలా జనసేన నాయకులు కార్యకర్తలు కొఠారు ఆదిశేషు . లక్ష్మీ దంపతులఆదేశాలతో పర్యవేక్షణ చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నీలం మల్లికార్జున రావు,నీలం శ్రీనివాసు,నీలం సూరిబాబు,పంట్ల అప్పారావు,మట్టా వెంకటేశ్వరరావు,మట్టా శ్రీను,ఆవాల రాజు,రేమల్లి తంబి,తిరుపతి వాసు,మట్టా సాయి సుధాకర్,పరసా వెంకటధర్మతేజ,భొట్ల భుజంగారావు,మేకా సంజయ్,మాసాబత్తుల నరేష్,లింగం శివ,మరీదు కిరణ్,మేకల రమేష్,మట్టా హరికృష్ణ, పోలిశెట్టి శివతేజ,కొఠారు ప్రవీణ్,పామర్తి లోకేష్,నామన దానయ్య,పి. పాపారావు,సి.హెచ్.కిషోర్ మరియు వీరమహిళలు పెనిమిజ్జి చిన్నమ్మ,మోగంటి శిరీష మరియు 100కి పైగా నియోజకవర్గ జనసైనికులు వాలంటీర్లుగా ఏర్పడి భక్తులకు సేవలందించడం జరిగింది.




### ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీకి

## అన్ని విధాలా సిద్ధం కావాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్



**అనంతపురం, ఫిబ్రవరి 28 : నవభూమి** :ఎన్టీఆర్ భరోసా పథకం కింద మార్చి 1వ తేదీన పెన్షన్ల పంపిణీకి అన్ని విధాలా సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఎన్టీఆర్ భరోసా పథకం కింద 1వ తేదీన పెన్షన్ల పంపిణీకి సంబంధించిన సన్నద్ధతపై డిఆర్డీఏ, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, బ్యాంకు నోడల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, ఎపిఎంలు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద మొత్తం పెన్షన్లు 2,79,695 ఉండగా, పెన్షన్ల మొత్తం 123.86 కోట్ల రూపాయలు పంపిణీ చేయాల్సి ఉందని, ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. పెన్షన్లను మార్చి 1వ తేదీ నుంచి 3వ తేదీలోపు పంపిణీ చేయాలన్నారు. 1వ తేదీన ఉదయం 7 గంటలకి పెన్షన్ల పంపిణీ ప్రారంభించాలని, సంతృప్తికరంగా లబ్ధిదారులు పెన్షన్లను తీసుకోవాలన్నారు. పెన్షన్ల పంపిణీలో ఎలాంటి హడావిడి చేయరాదని, మొదటిగా వృద్ధులకు అందించాలన్నారు. ఆస్పత్రిలో ఉన్న వారికి, అంధుల పాఠశాలలో చదువుతున్న వారికి, బంధువుల ఇళ్లలో ఉన్న వారికి, ఉపాధి హామీ పనులు చేస్తున్న వారికి పెన్షన్లు అందించాలంటే 300 మీటర్లు దాటాల్సి వస్తుందని, 300 మీటర్లు దాటి పెన్షన్లు ఇస్తే కారణాలను ఆన్లైన్ దరఖాస్తులో నమోదు చేయాలన్నారు. నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో సమావేశం ఏర్పాటు చేసి పెన్షన్ల పంపిణీకి సంబంధించిన వివరాలను తెలియజేయాలన్నారు. పంచాయతీ సెక్రెటరీలు, వార్డు అడ్మిన్ సెక్రటరీలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు ఈరోజు బ్యాంకుల నుంచి పెన్షన్ల మొత్తాన్ని విత్ డ్రా చేసి భద్రంగా ఉంచాలని, పెన్షన్ల పంపిణీకి అన్ని విధాలా సిద్ధం కావాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, ఎల్డిఎం నర్సింగరావు, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

## క్రాంతి నగర్ స్కూల్లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు




**నెల్లూరు,ఫిబ్రవరి 28,(నవభూమి):**:నెల్లూరు నగరంలోని దర్గామిట్ట (క్రాంతి నగర్) నగరపాలక ప్రాథమికోన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక విద్యార్థులు తమ ఆలోచనలు కనుగొనగా 50విజ్ఞాన నమూనాలను ప్రదర్శించారు.ప్రతి ఒక్కరిని ఇవి ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా క్రాంతి నగర్ ప్రాథమికోన్నత పాఠశాల హెచ్ఎం కొమ్మల కృష్ణయ్య మాట్లాడుతూ డాక్టర్ సివి రామన్ ను గుర్తు చేసుకుంటూ జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను పాఠశాలలో ఘనంగా నిర్వహించామన్నారు.విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతో పాటు వారి నైపుణ్యాన్ని వెలికితీయటమే ఈ ప్రదర్శన లక్ష్యమన్నారు.ఈ సందర్భంగా మంచి విజ్ఞాన నమూనాలు తయారు చేసిన వారికి బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా స్థానిక పాఠశాల ఉపాధ్యాయురాలు దీప్తి ఆర్ట్ గ్యాలరీని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఏఎస్ డబ్ల్యూ ఓ ఖాసీం, ఉపాధ్యాయులు బషీర్, రఘు,గురుమూర్తి, జయ లక్ష్మి,గౌసియా, సుజాత,లక్ష్మీ,విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా శివరాత్రి ఉత్సవాలు

## పలు నాటక ప్రదర్శనలు రథోత్సవాలతో చల్ల చింతలపూడి శ్రీ మేధా దక్షిణామూర్తి ఉత్సవాలు









**దెందులూరు ఫిబ్రవరి 28** జిల్లాలోనే మంచి పేరు పొందిన అత్యంత ప్రాచీనమైన ప్రసిద్ధి చెందిన దెందులూరు మండలం చల్ల చింతలపూడి లోని శివాలయంలో శ్రీ మేధా దక్షిణామూర్తి స్వామి వారి ఉత్సవాలను శివరాత్రి మూడవరోజు సందర్భంగా అంగరంగ వైభవంగా కనుల పండుగగా రెండవ స్వామివారిని భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకున్నారు ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో కనుల పండుగ జరిగింది.. జిల్లా నలుమూలల నుండి వందలాది మంది భక్తులు శ్రీ మేధా దక్షిణామూర్తి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శించుకునే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలక్కుండా శ్రీ మేధా దక్షిణామూర్తి స్వామి వారి ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు శివరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా కనులు పండుగ నిర్వహించారు భక్తులు పెద్ద ఎత్తున స్వామివారి దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలక్కుండా ముందస్తు జాగ్రత్తలు కమిటీ సభ్యులు తీసుకున్నారు. శివరాత్రి సందర్భంగా చల్ల చింతలపూడి గ్రామంలోని శ్రీ మేధా దక్షిణామూర్తి స్వామి వారి ఆలయ ఆవరణలో పలు నాటక ప్రదర్శనలు కోలాటం భజనలు నిర్వహిస్తున్నారు. ఆలయ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శ్రీ మేధా దక్షిణామూర్తి స్వామి వారి ఉత్సవాల సందర్భంగా అన్నదానానికి 35 వేల విరాళం అందజేత

## చైర్మన్ గారపాటి చౌదరి

**దెందులూరు ఫిబ్రవరి 28** జిల్లాలోనే అత్యంత ప్రాచీనమైన ప్రసిద్ధి చెందిన దెందులూరు మండలం చల్ల చింతలపూడి గ్రామంలో స్వయంభుగా వెలసిన శివాలయంలో శ్రీ మేధా దక్షిణామూర్తి స్వామి వారి ఉత్సవాలకు దెందులూరు మండలం కొవ్వలి గ్రామానికి చెందిన గ్రామ ప్రముఖులు తపన స్వచ్ఛంద సంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి ఉత్సవ కార్యక్రమాలకు రూ 35 వేల రూపాయల విరాళాన్ని చల్ల చింతలపూడి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేమన రాము గౌడ్. భారతీయ జనతా పార్టీ నాయకులు వేమన గణపతి. కొబ్బరికాయల వ్యాపార సంఘం మేస్త్రి మోదుగుమూడి రాంబాబు. లకు ఉత్సవాల ఆఖరి రోజున అన్నదానం నిమిత్తం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి కమిటీ సభ్యులకు విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో చల్ల చింతలపూడి గ్రామానికి చెందిన ప్రముఖ డ్రైవర్ ల అసోసియేషన్ నాయకులు బొప్పన పూర్ణ తదితరులు ఉన్నారు.



# గోరంట్ల మాధవ్‌పై రాజ ద్రోహం కేసు నమోదు చేయాలి

◆ కూటమి ప్రభుత్వాన్ని కూలదోసే ప్రయత్నం చేస్తున్నారా ◆ మాధవ్ వ్యాఖ్యలపై చర్యలు తీసుకుంటామన్న ఎస్పీ జగదీష్



**అనంత పురం ఫిబ్రవరి 28 నవభూమి :** హిందూపురం మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ మరో వివాదంలో చిక్కుకున్నారు. నిన్నటి రోజు విజయవాడ పోలీసుల నుంచి నోటీసులు అందుకున్న మాధవ్ రాష్ట్రంలో అంతర్యుద్ధం రానుందంటూ చేసిన వ్యాఖ్యల మీద తెలుగుదేశం పార్టీతో పాటు జనసేన నాయకులు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదే అంశంపై వారు జిల్లా ఎస్పీ జగదీష్ కు ఫిర్యాదు చేశారు. అనంతపురం జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చిన టిడిపి, జనసేన నాయకులు గోరంట్ల మాధవ్ చేసిన వ్యాఖ్యలపై ఫిర్యాదు చేసి, దానికి సంబంధించిన వీడియోలను అందజేశారు. రాష్ట్రంలో అంతర్యుద్ధం రానుందంటే ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు గోరంట్ల మాధవ్ తో పాటు వైసీపీ శ్రేణులు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోందని వివరించారు. రాష్ట్రంలో అలజడులు సృష్టించి..వ్యక్తులు, వర్గాల మధ్య వైశ్యమ్యాలు సృష్టించే ప్రయత్నం జరుగుతోందన్నారు. అందుకే గోరంట్ల మాధవ్ ని అరెస్టు చేసి విచారించాలని వారు విజ్ఞప్తి చేశారు. దీనిపై జిల్లా ఎస్పీ కూడా సానుకూలంగా స్పందించినట్లు వివరించారు. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచనల మేరకు ఫిర్యాదు చేసినట్లు నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకుడు గంగారామ్, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీ నరసింహా, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్ మాట్లాడుతూ మొదటి నుంచి వివాదాలతో గోరంట్ల మాధవ్ వార్తల్లో ఉన్నారని.. ఆయన పబ్లిసిటీ కోసం ఏమైనా చేస్తారన్నారు. సీఐగా ఉన్నప్పటి నుంచి ఆయన తీరు ఇలానే ఉందన్నారు. అత్యాచార బాధితుల పేర్లను బహిరంగంగా చెప్పినందుకు కేసులు నమోదయ్యాయన్నారు. దీనిపై ఫిర్యాదు చేసింది కూడా గతంలో వైసీపీలో ఉన్న వాసిపద్మ అని గుర్తు చేశారు. దీనిపై కూటమి ప్రభుత్వానికి ఏంటి సంబంధం అని నిలదీశారు. ఇందులో మాకేంటి సంబంధం అని ప్రశ్నించారు. దానికి అంతర్యుద్ధం వస్తుందని చెప్పడం ఏంటని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని కూలదోసే ప్రయత్నం చేస్తున్నారా అంటూ నిలదీశారు. ఇలాంటి వ్యాఖ్యల మీద రాజద్రోహం కింద కేసు నమోదు చేయాలన్నారు. గోరంట్ల మాధవ్ ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకోకపోతే జిల్లా నుంచి తరిమికొడతామని హెచ్చరించారు. జనసేన నగర అధ్యక్షుడు బాబురావు, నగర ప్రధాన కార్యదర్శి ఇమామ్ హుస్సేన్ లు మాట్లాడుతూ గోరంట్ల మాధవ్ అనంతపురం జిల్లాకు పట్టిన ఒక చీడపురుగు లాంటి వ్యక్తి అని వ్యాఖ్యానించారు. మాధవ్ కాదు కదా ఆయన్ని వెంట జగన్ రెడ్డి వచ్చి ఎన్ని కుట్రలు పన్నినా కూటమి ప్రభుత్వాన్ని ఇంచు కూడా కదిలించలేరని అన్నారు.

# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర బడ్జెట్

◆ వ్యవసాయం, నీటి పారుదల రంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వటం హర్షణీయం

◆ సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు "ఆళ్ళ"



**హనుమాన్ జంక్షన్, ఫిబ్రవరి 28 :** రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం అసెంబ్లీలో 3,22,359 కోట్లతో 2025-26 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ సంక్షేమానికి, అభివృద్ధికి, హామీల అమలుకు సమ ప్రాధాన్యత ఇచ్చి స్వర్ణాంధ్ర నిర్మాణానికి బాటలు వేసేలా వుందని సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు, నాగార్జునసాగర్ ఎడమకాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్, జలవనరుల రంగ నిపుణులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై స్పందిస్తూ ఈరోజు మధ్యాహ్నం విజయవాడలోని సాగునీటి వినియోదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర కార్యాలయం నుండి పూర్తి వివరాలతో ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ వై.సి.పి. చేసిన విధ్వంసాలనుంచి వ్యవస్థలను పునరుద్ధరిస్తూ అనేక సవాళ్ళను, సంక్లిష్ట పరిస్థితులను అధిగమించి రాష్ట్రాన్ని పునర్నిర్మించేలా బడ్జెట్ ను రూపొందించిన ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ బడ్జెట్ లో రైతులకు అతి ముఖ్యమైన జలవనరుల శాఖకు 18,019 కోట్లు, పోలవరం ప్రాజెక్టు కోసం 6,705 కోట్లు, వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు ప్రత్యేకంగా 48,341 కోట్లతో ప్రవేశపెట్టిన వ్యవసాయ బడ్జెట్ అందులో అన్నదాత సుఖీభవ, పి.ఎం. కిసాన్ పథకం అమలుకు 9400 కోట్లు, ఉచిత వ్యవసాయ విద్యుత్ పథకానికి 12,773 కోట్లు, ఉపాధి హామీకి 6,026 కోట్లు కేటాయించటం రైతులకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. అట్లాగే పాఠశాల విద్యాశాఖ కు 31,805 కోట్లు, గ్రామాల అభివృద్ధి కొరకు పంచాయితీ రాజ్ శాఖకు 18,847 కోట్లు, జలజీవన్ మిషన్ కు 2,800 కోట్లు, ఇంధన శాఖకు 13,600 కోట్లు, ఎన్.టి.ఆర్. భరోసా పెన్షన్లకు 27,518 కోట్లు, తల్లికి వందనం కోసం 9,407 కోట్లు కేటాయించటం జరిగిందని అన్నారు. ఈ బడ్జెట్ వలన సాగుకు అవసరమైన పెట్టుబడి ఎతుక్కొనవలసిన అవసరం లేకుండా ప్రభుత్వమే సహకారం అందించటం కూటమి ప్రభుత్వ ప్రాధాన్యతల్లో రైతు సంక్షేమమే ప్రాధాన్యత అనే విషయం ఈ బడ్జెట్ కేటాయింపుల ద్వారా మరోసారి స్పష్టమైందన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు భారీ ఎత్తున నిధులు కేటాయించి, పంటలకు మద్దతు ధర కల్పించేలా, రైతాంగానికి వెన్నుదన్నుగా నిలిచేలా కేటాయింపులు జరపటం చారిత్రాత్మకమన్నారు. అలాగే ఈ బడ్జెట్ లో విద్య, సాగునీటి రంగం, ఐ.టి., పరిశ్రమలు, గ్రామీణాభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనవంటి ఇతర రంగాలకు భారీ కేటాయింపులు చేయటం హర్షణీయమన్నారు. 2014-19 మధ్య టి.డి.పి. ప్రభుత్వం మూలధన వ్యయం కోసం 59 శాతం ఖర్చు చేస్తే 2019-24 మధ్యలో వై.సి.పి. ప్రభుత్వం కేవలం 22 శాతం ఖర్చు చేసిందని, జగన్ పాలనలో మూలధన వ్యయం 60 శాతానికి తగ్గిందని మూలధన వ్యయానికి ఖర్చు పెట్టకపోతే రాష్ట్ర ఆర్థిక వృద్ధి ఉండదనే ప్రాథమిక సూత్రాన్ని పాటించి ప్రస్తుత బడ్జెట్ లో మూలధనం వ్యయం నిధులు పెంచి 40,635 కోట్లు కేటాయించడం జరిగింది అన్నారు..

## ఈరన్న స్వామి దేవస్థాన శాశ్వత

# అన్నదానానికై రూ.50 వేలు విరాళం అందజేత

**కౌతాళం, ఫిబ్రవరి28(నవభూమి):** జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ఉరుకుంద శ్రీ నరసింహ ఈరన్న స్వామి దేవస్థాన శాశ్వత అన్నదానం కొరకు కర్నూలుకుచెందిన భక్తులు గాజుల రాజేశ్వరి వారు రూ.50 వేలు శుక్రవారం అందజేశారు. ఈవో మేడిపల్లి విజయ రాజు గదాతలకు శ్రీ స్వామి దర్శనం, స్వామివారి శేష వస్త్రాము, లడ్డూ ప్రసాదాలు,ఆశీర్వాదాలు కల్పించి,బాండు పేపర్, పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా దాతలు, భక్తులు మాట్లాడుతూ స్వామివారి ఆలయ అభివృద్ధికి ముమ్ముందు కూడా తమవంతుగా సాయం అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ కే.వెంకటేశ్వర్లు, తెలుగుదేశం జిల్లా కార్యదర్శి కొట్రేష్ గౌడ్, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.



## నేటి నుంచి పెద్దింటి అమ్మవారి జాతర ( తీర్థం ) వార్షిక మహోత్సవములు



**దెందులూరు, ఫిబ్రవరి 28 (కైకలూరు)** :ఏలూరు జిల్లా కైకలూరు మండలం కొల్లేటికోటలో పెద్దింట్లమ్మ వారి జాతర స్వస్తిశ్రీ చంద్రమాన శ్రీ క్రోధి నామ సంవత్సరం ఫాల్గుణ శుద్ధ పాఢ్యమి ది.01-3-2025 అనగా శనివారం నుండి ఫాల్గుణ శుద్ధ పౌర్ణమి ది.13-3-2025 తేదీ అనగా గురువారం వరకు కైకలూరు మండలం, కొల్లేటికోట గ్రామంలో వేంచేసి చల్లని తల్లిగా కోరిన కోరికలు తీర్చే కలపవల్లిగా సంతాన లక్ష్మిగా ఉన్న శ్రీ పెద్దింట్లమ్మ వారి జాతర తీర్థం వార్షిక మహోత్సవములు అత్యంత వైభవంగా నిర్వహించబడును అని ఆలయ శ్రీ పెద్దింట్లమ్మ తల్లి ఆలయ ఈవో కూచిపూడి శ్రీనివాస్ కమిటీ అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని కావున ప్రజలందరూ విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదములు స్వీకరించాలని కొల్లేటి గ్రామ ముద్దుబిడ్డ. పైడి చింతపాడు తెలుగుదేశం పార్టీ మహిళా సీనియర్ నాయకురాలు. కొల్లేరు ప్రజా సంక్షేమ సమితి చైర్ పర్సన్ ముంగర ఉమాదేవి కోరారు. అమ్మవారి కృపా కటాక్షములకు పాత్రులు కావాలని ఉమాదేవి తెలిపారు.

## సాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలి

### గుండుగోలను సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు. గంధం లక్ష్మణ్ రావు



**దెందులూరు.ఫిబ్రవరి 28** :మండలంలోని గుండుగోలను పరిధిలోని రైతులకు సాగునీటి కి ఇబ్బందులు లేకుండా చూడాలని గుండుగొలను సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు గంధం లక్ష్మణరావు అధికారులను కోరారు. శుక్రవారం భీమడోలు మండలం గుండుగోలను ఇరిగేషన్ కార్యాలయంలో స్థానిక రైతులతో కలిసి గుండుగోలను సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు గంధం లక్ష్మణరావు అధికారులతో మాట్లాడారు.కాల్వలో సాగునీరు 838 క్యూసెక్కుల నీటిని విడుదల చేశామని అధికారులు తెలిపారు.అయితే మరో 200 క్యూసెక్కుల నీటిని అదనంగా పెంచాలని కోరారు.రైతులు ఉన్నారు.

## అందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిందే: దెందులూరు ఎస్సై శివాజీ



**దెందులూరు ఫిబ్రవరి 28** :ఈ నూతన మోటార్ వెహికల్ చట్టం ప్రకారం, మార్చి 1 నుండి ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన వారికి భారీ జరిమానాలు విధించనున్నారు అని దెందులూరు ఎస్సై శివాజీ ప్రజలకు ఈ పత్రిక ప్రకటన ద్వారా తెలియ చేసినారు.ముఖ్యంగా హెల్మెట్ ధరించకపోవడం, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్, ప్రమాదకరంగా వాహనం నడిపించడం, ఓవర్ స్పీడ్, ట్రిపుల్ రైడింగ్, సీట్ బెల్ట్ లేకపోవడం వంటి నిబంధనల ఉల్లంఘనలకు గణనీయమైన జరిమానాలు విధిస్తారని,ఈ మార్పుల ప్రకారం, ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించకుంటే భారీ మొత్తంలో జరిమానా చెల్లించాల్సి వస్తుంది.ముఖ్యంగా లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే ?5000, హెల్మెట్ లేకుండా ఉంటే ?1000, ట్రిపుల్ రైడింగ్‌కు ?1000, ప్రమాదకరమైన డ్రైవింగ్‌కు మొదటి నేరానికి ?1500, రెండో నేరానికి ?10,000 జరిమానా విధించనున్నారు.లిఈ కొత్త చట్టం అమలుపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం, వాహనానికి సంబంధిత ధృవపత్రాలు కలిగి ఉండడం వంటి నిబంధనలను తప్పకుండా పాటించడం అవసరం. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, ఈ నూతన నిబంధనలు ప్రజల భద్రత కోసం తీసుకున్న చర్యలుగా భావించాలి అని దెందులూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ శివాజీ తెలియ జేశారు.

# మాతృ శిశు మరణాలు నివారించాలి

**అనంతపురం, ఫిబ్రవరి 28 : నవభూమి** :మాతృ ,శిశు మరణాలు నివారించాలని డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి ఆదేశించారు. శుక్రవారం నగరంలోని డిఎంహెచ్ఓ కార్యాలయంలో డిఎంహెచ్ఓ అధ్యక్షతన జనవరి మాసంలో జిల్లాలో మాతృమరణాలు శిశు మరణాలు జరగడానికి గల కారణాలపై ఆ ప్రాంత డాక్టర్స్ మరియు సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ మాతృమరణాలు, శిశుమరణాలు నివారించాలని, శిశు మరణం కానీ, మాతృ మరణం కానీ జరిగినప్పుడు మరణానికి ముందు ఏ రకమైన ఇబ్బందులు ఎదురైనాయి, మరణానికి గల కారణాలు తెలుసుకొని మరోసారి అలాంటి కారణంతో మరణం జరగకుండా డాక్టర్స్, సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే గర్భిణీ స్త్రీ డెలివరీ తరువాత కూడా తగిన జాగ్రతలు తీసుకోవాలని తెలిపారు. ఐసిడియస్ ప్రాజెక్టు వారు గర్భిణీ స్త్రీలకు అందించే న్యూట్రిషన్ ఫుడ్ ను వారు సంపూర్ణముగా తీసుకొనేలా చూసి రక్తహీనతతో బాధపడకుండా చూడాలన్నారు. ప్రతి గర్భిణీ స్త్రీని 12 వారాలలోపు రిజిస్ట్రార్ చేసుకొని ఆమెకు అన్నిరకాల వైద్య పరీక్షలు, వైద్యసేవలు అందించాలని కోరారు. ప్రతి గర్భిణీ స్త్రీని పరీక్షించాలని, ప్రమాదకర లక్షణాలు వున్న గర్భిణీ స్త్రీల పట్ల జాగ్రతలు తీసుకొంటూ సుఖప్రసవం జరిగేలా చూడాలని సూచించారు. రక్తహీనత వున్నా, గుండె సంబంధిత సమస్యలు వున్నా, తక్కువ ఎత్తు, తల్లి గర్భంలో ఉమ్మనీరు తక్కవ వున్నా, బిడ్డ పెరుగుదల లేకపోయినా, హై రిస్క్ గర్భవతులను గుర్తించి వారికి ప్రత్యేక వైద్యసేవలు



డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి

అందించాలన్నారు. ఆశాడే రోజున ప్రాథమిక ఆరోగ్య కేంద్రము డాక్టర్స్ వైద్య సిబ్బందికి, గర్భిణీ స్త్రీలకు, తల్లి మరియు బిడ్డకు సంబంధించిన ఆరోగ్యంపై అవగాహన కల్పించాలన్నారు. శిశు మరణాల విషయంలో కూడా తగిన జాగ్రతలు తీసుకోవాలని, ఏ శిశు అయినా నెలలు నిండక పుట్టినా, లేదా తక్కువ బరువుతో పుట్టినా, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతున్నా, యన్ఆర్సిలో చేర్పించి పిల్లల ఆరోగ్యం కాపాడాలన్నారు. మాల్ న్యూట్రిషన్ వల్ల ఏ శిశువు మరణించకూడదన్నారు. పుట్టిన ప్రతి శిశువుకు గంటలోపు తల్లిపాలు తాగించాలన్నారు.ఈ సమావేశంలో డిసిహెచ్ఎస్ డా. పాల్ రవికుమార్, స్త్రీ వ్యాధి నిపుణులు డా.ఇందిరా ప్రియదర్శిని, చిన్న పిల్లల వ్యాధి నిపుణులు డా. ప్రత్యూష, మత్తు మందు నిపుణులు డా.జగదీష్, వాక్సిన్ స్టోర్ మేనేజర్ బివి.రాజు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

### పరిశ్రమల ఏర్పాటుకు జాప్యం లేకుండా

# అనుమతులను మంజూరు చేయాలి

◆ **అధికారులను ఆదేశించిన జాయింట్ కలెక్టర్ కార్తీక్**



**నెల్లూరు, ఫిబ్రవరి 28,(నవభూమి):** :నెల్లూరు జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు జాప్యం లేకుండా అనుమతులను మంజూరు చేయాలని జాయింట్ కలెక్టర్ కార్తీక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా పరిశ్రమలు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు వచ్చిన దరఖాస్తుల పురోగతి,పిఎంఈజిపి రుణాల మంజూరు,క్లస్టర్ డెవలప్‌మెంటు ప్రోగ్రాం మొదలైన అంశాలను జిల్లా పరిశ్రమలశాఖ జిఎం ప్రసాద్ వివరించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏర్పాటవుతున్న పరిశ్రమలకు సంబంధించి అన్ని అనుమతులను ఆయాశాఖల అధికారులు సత్వరమే మంజూరు చేయాలన్నారు.పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్దిష్ట గడువు కంటే ముందుగా అనుమతులు ఇవ్వాలన్నారు.పరిశ్రమల ఏర్పాటుకు భూసేకరణ ప్రక్రియను వేగవతంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు.గోల్డ్ క్లస్టర్ ఏర్పాటుకు సంబంధిత నిర్వాహకులు ముందుకు రానందున ప్రభుత్వ ఆదేశాల మేరకు రద్దు చేస్తున్నట్లు తెలిపారు.ప్రింటింగ్ క్లస్టర్ నిర్వాహకులు మల్లికార్జున్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి, కేశవరావు తదితరుల విజ్ఞప్తి మేరకు ప్రింటింగ్ క్లస్టర్ ఏర్పాటుకు ఇదివరకే ఆమంచర్ల వద్ద కేటాయించిన భూమికి బదులు కేకే గుంట, అనంతవరం వద్ద ఏపీఐఐసీ ఆధ్వర్యంలో వున్న భూమిని పరిశీలించి కేటాయించాలని ఏపీఐఐసీ అధికారులకు సూచించారు.చిన్న,మధ్యతరగతి




పరిశ్రమలను ప్రోత్సహించేందుకు పిఎంఈజిపి రుణాలను విరివిగా మంజూరు చేయాలని సూచించారు.ఏపీఐఐసీ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుకు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందని, ఆ మేరకు అనువైన స్థలాలను ఎంపిక చేసి నివేదిక పంపాలని ఏపీఐఐసి అధికారులను ఆదేశించారు. నారంపేట మెగా ఇండస్ట్రియల్ పార్క్ వద్ద విద్యుత్,తాగునీరు ఏర్పాటుకు సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో ఎపిఐఐసి జడ్ఎం శివకుమార్,డిప్యూటీ జోనల్ మేనేజర్ సురేష్,జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్‌రెడ్డి,ఎల్‌డిఎం శ్రీకాంత్ ప్రదీప్,ఇరిగేషన్ ఎస్ఈ దేశ్‌నాయక్,డిటిసి చందర్,ప్రింటింగ్ క్లస్టర్ నిర్వాహకులు బూదూరు మల్లికార్జున్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, కేశవరావు,కమిటీ సభ్యులు ఎపికె రెడ్డి,ఒమ్మిన సతీష్,తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింలకు అండ తెలుగుదేశం జండా అని నిరూపించిన చంద్రబాబు

◆ **టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ సెక్రెటరీ ఖలీలుద్దీన్**

**గుంటూరు, ఫిబ్రవరి 28** (నవభూమి) జనరంజకమైన బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ చరిత్ర బడ్జెట్లో 2025 నందు అల్పసంఖ్యాక వర్గాల (మైనారిటీల) బడ్జెట్ కొరకు 5434 కోట్లు కేటాయించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ కి, మైనారిటీ %ఽ% న్యాయ శాఖ మంత్రి ఫారుక్ కి, రాష్ట్ర మైనార్టీ సలహాదారులు %హీూ% షరీఫ్ కి ధన్యవాదాలు తెలియజేసిన తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ సెక్రెటరీ మహమ్మద్ ఖలీలుద్దీన్. ఈసందర్భంగా ఖలీలుద్దీన్ మాట్లాడుతూ ఇది జనారంజకమైన బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ఈ బడ్జెట్ దోహదపడుతుంది అన్నారు. మైనార్టీల అభివృద్ధికి ఎన్నడూ తెలుగుదేశం పార్టీనే ఆదుకుంటుంది అని గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉర్దూ యూనివర్సిటీ కి 2000 ఎకరాలలో ఏర్పాటు,నాంపల్లిలో హజ్ హౌస్ నిర్మాణం, పాతబస్తీ అభివృద్ధికి నిధులు కేటాయించి అభివృద్ధి చేయడం, ప్రస్తుతం కడపలో హజ్ హౌస్ 90% పూర్తి చేయడం జరిగింది.ఇమామ్ మౌజన్ లకు జీతాలు మొదలుపెట్టింది టీడీపీ పార్టీనే అంతేకాక ముస్లిం వెనుకబడిన వారనీ దుకాణ్ మకన్, ఆదరణ పథకం,మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసింది టీడీపీనే షాదిఖానా,ఖాభారస్తాన్ లకు నిధులు కేటాయించి అభివృద్ధికి ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర చరిత్రలో 5434 వేల కోట్ల బడ్జెట్ కేటాయించడమే దానికి



నిదర్శనమని ఈ సందర్భంగా తెలియజేశారు.రేపటి నుండి మొదలుకాబోతున్న రంజాన్ మాసంలో ముస్లిం ఉద్యోగులు 1గంట ముందే ఆఫీస్ల నుండి పోవుటకు అనుమతించబడింది.నమాజ్ కొరకు మసీద్ లలో అవసరమైనా ఏర్పాటు చేయాలనీ అధికారులకు ఆదేశాలు జారిచేయటం ఎంతో సంతోషదాయకంమని ఖలిలుద్దీన్ %చీణా% ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసారు.

# అక్రమ అరెస్టులతో కూటమి ప్రభుత్వం పతనం ఖాయం

## డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య



**అనంతపురం, ఫిబ్రవరి 27 : నవభూమి** :రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని.. కక్షసాధింపుల్లో మాత్రం సఫలం అవుతోందని అనంతపురం నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య పేర్కొన్నారు.సినీ నటుడు పోసాని కృష్ణమురళి అరెస్ట్‌పై ఆమె స్పందించారు. ఓ రాజకీయ పార్టీ కార్యకర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు కనీసం ప్రాథమిక విచారణ చేయడాకుండా రాత్రికి రాత్రే పోసానిని అరెస్ట్ చేయడం ఏంటని ప్రశ్నించారు. 26వ తేదీ రాత్రి అరెస్ట్ చేసి నోటీసులో మాత్రం 27వ తేదీ రాత్రి అరెస్ట్ చేసినట్లు ఎలా పేర్కొంటారన్నారు. కూటమి ప్రభుత్వం తన కక్షసాధింపుల కోసం వ్యవస్థలను వాడుకుంటోందని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి చర్యలు మంచిది కాదన్నారు. పోలీసుల తీరుపై సాక్షాత్తూ హైకోర్టు మొట్టికాయలు వేస్తున్నా వారిలో మార్పు రాకపోవడం బాధాకరమని తెలిపారు. 9 నెలలుగా పాలనలో వైఫల్యం చెందుతున్న కూటమి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందన్నారు. కూటమిలోని పార్టీలకు వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా తప్పుడు కేసులు నమోదు చేస్తూ.. ప్రశ్నించే గొంతులను అణగదొక్కుతూ కక్షసాధింపు చర్యలకు పరాకాష్టకు చేరుస్తున్నారని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పోలీస్ వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నారని తెలిపారు. లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేయడానికే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పరిమితం అవుతున్నారని విమర్శించారు. ఈ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడుతున్నాయని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వంలో పరిపాలన చేయడం చేతకాక వైసిపి నాయకులను అక్రమంగా అరెస్ట్ చేస్తున్నారని ఇది సమంజసం కాదని త్వరలో కూటమి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని వాసంతి సాహిత్య హెచ్చరించారు.

# ఆశ్రమం సమీపంలో వాహనాల తనిఖీలు చేసిన రవాణా శాఖ అధికారులు






**దెందులూరు.ఫిబ్రవరి 28 నవభూమి** :శుక్రవారం తెల్లవారుజామున భీమడోలు చెక్కెర కర్మాగారం సమీపంలో అతివేగముతో ప్రయాణిస్తున్న అంబులెన్స్ అదుపుతప్పి డివైడర్ను ఢీకొని బోల్తా పడిన ఘటన నేపధ్యములో ఉప రవాణా కమిషనరు షేక్ కరీమ్ ఆదేశాల మేరకు వాహన తనిఖీ అధికారులు ఆశ్రమం, ప్రభుత్వాసుపత్రి మరియు పట్టణములోని రెండు ప్రైవేటు ఆసుపత్రులలో అంబులెన్సులను వాహన తనిఖీ అధికారులు తనిఖీ చేశారు.డ్రైవింగ్ లైసెన్స్, వాహన సంబంధిత పత్రాలను మరియు వాహనంలో ప్రధానముగా ఉండవలసిన ప్రథమ చికిత్స కిట్, ఆక్సిజన్ సిలెండర్, అత్యవసర సామాగ్రి తదితర విషయాలను సరైన విధముగా నిర్వహిస్తున్నది, లేనిది వాహన తనిఖీ అధికారులు పరిశీలించారు. వాహనాలను నడిపే సమయములో తీలుకోవాల్సిన జాగ్రత్తలను అంబులెన్స్ డ్రైవర్లకు వారు వివరించారు. ఈ తనిఖీల్లో మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్లు ఎన్.డి.విఠల్, బి.శేఖర్ పాల్గొన్నారు..

# ఏపీలో కొత్త రేషన్ కార్డుల పక్రియను వెంటనే చేపట్టాలి

- రాష్ట్రంలో కొత్తగా వివాహం చేసుకున్న వారు లక్షలమంది ఎదురుచూపు
- ఇప్పటికే తెలంగాణలో మూడు దఫాలుగా కొత్త రేషన్ కార్డుల ప్రక్రియ
- సిపిఐ బద్వేల్ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్



**కాశినాయన ఫిబ్రవరి 28 ( నవభూమి )** : రాష్ట్రంలో లక్షల కుటుంబాలు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధికి దూరం అవుతున్నాయని ప్రభుత్వము వెంటనే నూతన రేషన్ కార్డుల పక్రియ కార్యక్రమాన్ని చేపట్టి సంక్షేమ పథకాలను పేదలకు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పిడుగు మస్తాన్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వివాహం అనంతరం లబ్ధి పొందే కుటుంబాలు లక్షల్లో ఉన్నాయని వీటికి రేషన్ కార్డుల పక్రయ లేనందున ప్రభుత్వం సంక్షేమ పథకాల జాబితలో లెక్క లేకుండా పోతున్నాయని కావునా వెంటనే రేషన్ కార్డులు మంజూరు చేయాలన్నారు. నూతన కూటమి ప్రభుత్వం ఏర్పడి 9 నెలల కావస్తున్న ఇంతవరకు కార్యాచరణ లేదన్నారు.మొదట్లో జులై , ఆగస్టు లలో మంజూరు చేస్తామనీ ప్రకటించి ఇప్పటికి కొత్త రేషన్ కార్డుల మంజూరు పై ఎటువంటి పురోగతి లేదని కొత్త కార్డులు చేర్పులు , మార్పులకు వైయస్సార్ ప్రభుత్వం లో సుమారు 3 .36 లక్షల దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నట్లు అధికార నివేదికలు సూచిస్తున్నాయని తెలిపారు. ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం అవకాశం కల్పిస్తే కొన్ని లక్షల దరఖాస్తులు వచ్చే అవకాశలు ఉన్నాయని వాటిని వెంటనే పురోగతికి ప్రభుత్వము చొరవ చూపాలని పేర్కొన్నారు. : ఇప్పటికే మూడు దఫాలుగా తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల పక్రయ మొదలు :తెలంగాణలో మూడు దఫాలుగా కొత్త రేషన్ కార్డులు దరఖాస్తు స్వీకరిస్తుండగా ఆంధ్ర ప్రదేశ్ లో మాత్రం అటువంటి పక్రియ చేపట్టకపోవడంతో నూతన వివహ దంపతులు ఎదురు చూపులు తప్పడం లేదన్నారు. గత సంవత్సరం నుంచి కొత్త రేషన్ కార్డులు లేనందున ఆధార్ కార్డు మాదిరిగానే పిల్లల చదువులకు కులధృవీకరణ , ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ , విద్యా రుణాలు , ఆరోగ్య శ్రీ కార్డులకు , తదితర దరఖాస్తులకు సమస్యగా మారుతుందన్నారు. కావునా ఇప్పటికైనా కొత్త రేషన్ కార్డుల మంజూరు పక్రియ వెంటనే కూటమి ప్రభుత్వం మొదలు చేపట్టాలని అలాగే కొత్త కార్డులు దరఖాస్తుల ఆధారంగానే ప్రభుత్వ సంక్షేమ పథకాల జాబితా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# భూముల రీ సర్వే పనులు వేగవంతంగా పూర్తి చేయాలి





**బాపట్ల -నవభూమి**:బాపట్ల, జిల్లాలో భూముల రీ సర్వే పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశారు. శుక్రవారం పర్చూరు మండలం రమణాయ పాలెంలో భూములరీ సర్వే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు క్రింద భూముల రీ సర్వే చేయడానికి ఎంపిక చేయబడిన గ్రామాల్లో సర్వే కార్యక్రమాలు పారదర్శ%శీ%గా చేపట్టాలని ఆయన అన్నారు. గ్రామాల్లో భూములకు సంబంధించి రీ సర్వే చేపట్టే ముందు రైతులకు నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ చెప్పారు. గ్రామాల్లో రైతులందరికీ రీ సర్వే జరిగే విషయాన్ని పూర్తి స్థాయిలో తెలియ జేయాలన్నారు. రీసర్వే విషయ%శీ% గురించి రైతులకు ఫోన్ ద్వారా సమాచారం తెలియజే యాలన్నారు. గ్రామాల్లో ప్రజలకు టామ్ టామ్ ల ద్వారా రీ సర్వే గురించి తెలియ జేయా లన్నారు.రమణాయపాలెం గ్రామంలో రీ సర్వే పనులు మార్చి 13 నాటికి పూర్తి చేయాలని ఆయన అధికారులకు సూచనలు జారీ చేశారు. రమణాయ పాలెం గ్రామంలో 5వేల120మంది రైతులు ఉన్నారని వారికి సంబంధించి 6వేల227 ఎకరాలు భూములు రీ సర్వే చేయడం జరుగు తుందని ఆయన తెలియజేశారు. బాపట్ల- పర్చూరు ఆర్%డ% బి రహదారిలో 13వ కిలోమీటర్ వద్ద రోడ్డు మరమ్మత్తులు చేపట్టడానికి చర్యలు తీసుకుంటామని ఆయన తెలియ జేశారు. రమణాయపాలెం గ్రామంలో పొగాకు రైతులు తాము పండించిన పొగాకుకు సరైన గిట్టుబాటు ధర లేదని పొగా కొనుగోలు చేయడానికి ఎవరు కూడా ముందుకు రావడంలేదని గత సంవత్సరం 12వేల రూపాయలుధర ఉంటే ఈ సంవత్సరం 4 వేల రూపాయలు మాత్రమే ధర పలుకుతు%శీ%దనని పొగాకు కొనుగోలు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను ఈ సందర్భంగా రైతులు కోరారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ఐటిసి ప్రతినిధులతో మాట్లాడి పొగాకు కొనుగోలు చేయడానికి తీసుకుంటామని ఆయన తెలియజే శారు. అలాగే రమణాయపాలెం గ్రామంలో రైతులకు రుణాలు ఇవ్వడంలో ఏపీజీబీ బ్యాంక్ నిర్లక్ష్యం వస్తుందని సేవలు కూడా సక్రంగా లేవని జాతీయ బ్యాంకును రమణాయ పాలెం గ్రామంలో ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో సర్వే శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రసాదరావు, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా తహసీల్దార్ బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వ బడ్జెట్లో సామాన్య ప్రజలకు మొండి చేయి

## ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్



**నెల్లూరు,ఫిబ్రవరి 28,(నవభూమి)**::గుంటూరు శాసనమండలి ఆవరణలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శాసనమండలి సభ్యులతో కలిసి తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు గత ఏడాది ఎన్నికల సందర్భంగా ఉద్యోగులు,నిరుద్యోగులను కూటమి పార్టీలు హామీలతో ఆకట్టుకొని.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు.2019లో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మొదటి కాబినెట్ లోనే ఉద్యోగులకు 29 శాతం ఐఆర్ ప్రకటించారని, 23 శాతం పీఆర్సీని ఇచ్చారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం మంచి ఐఆర్ ఇస్తామని, పీఆర్సీని అమలు చేస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చారని.. ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.ఈ బడ్జెట్ లో ఐఆర్ ప్రకటిస్తారు,పీఆర్సీ కోసం కమిటీ వేస్తారని, ప్రజలందరూ ఆశగా ఎదురు చూశారని,బడ్జెట్లో ప్రస్తావన లేదన్నారు.నిరుద్యోగులకు సంబంధించి మెగా డీఎస్సీ అని ప్రకటించి,ఇప్పటి వరకు నోటిఫికేషన్ ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు.కొత్త ఉద్యోగాల గురించి ఎక్కడా ప్రభుత్వం నుంచి స్పష్టత లేదు అని, నిరుద్యోగులకు ఇస్తామన్న భృతిపై కేటాయింపులు లేవన్నారు.విద్యార్థులకు గత ఏడాదికి సంబంధించి మూడు క్వార్టర్ల బకాయిలను కూడా చెల్లించలేదని,ఇప్పటి వరకు ఆరు క్వార్టర్ల ఫీజు రీయింబర్స్ మెంట్ పెండింగ్ లో పెట్టారని,పరీక్షలు పూర్తవుతున్న నేపథ్యంలో బకాయిలు ఉన్నాయంటూ.. విద్యాసంస్థల యాజమాన్యాలు సర్టిఫికేట్లు ఇవ్వడం లేదన్నారు.రాష్ట్రం అప్పుల పాలయ్యిందని గత ప్రభుత్వంపై నిందలు వేశారని, బడ్జెట్ లో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 2023-24 లో కేవలం రూ.79 వేల కోట్లు మాత్రమే అప్పులు తీసుకువచ్చారని రాశారని,అన్ని పథకాలు అమలు చేసిన తరువాత కూడా చేసిన అప్పులు ఇవే అన్నారు.కానీ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలకు గానూ ఏ పథకాన్ని అమలు చేయకుండానే ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.1.04 లక్షల కోట్లు అప్పులు చేస్తామని,గత ఏడాది రూ.98,576 కోట్లు అప్పులు చేశామని బడ్జెట్ లో ప్రకటించారని,బడ్జెట్ లోని డొల్లతనంపై సభలో నిలదీస్తామన్నారు.

# శ్రీ విద్యా నిలయంలో సిద్ధార్థ జన్మదిన వేడుకలు



**దెందులూరు.ఫిబ్రవరి 28 :**శ్రీ విద్యా నిలయం హైస్కూల్లో 9వ తరగతి చదువుతున్న నార్లపాటి సిద్ధార్థ పుట్టినరోజు వేడుకలు చాలా ఘనంగా తోటి విద్యార్థులు మరియు గురువులు ఆశీస్సులతో జరిగాయి ..కేకులు ,పెన్నులు చాక్లెట్ లు పంచి పెట్టటం జరిగింది ,హెడ్ మాస్టారు రవి . క్లాస్ టీచర్ కల్పన మరియు తెలుగు టీచర్ రమాదేవి ఇతర టీచర్ సుధా , కవిత తేజ సుగుణ టీచర్స్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# పివికేఐటిలో ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం



**అనంత పురం ఫిబ్రవరి 28 నవభూమి :**నగరంలోనిరుద్రంపేట రోడ్డులోని పివికేకే ఇంజనీరింగ్ కళాశాల (అటానమస్) నందు హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ డా. బండి రమేష్ బాబు అధ్యక్షతన జాతీయ విజ్ఞాన దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జెఎన్‌యు భౌతిక శాస్త్ర ఆచార్యులు ప్రొఫెసర్ ఆర్. పద్మ సువర్ణ మాట్లాడుతూ విజ్ఞాన శాస్త్రం యొక్క ఆవశ్యకతను, ప్రాచీన కాల పద్ధతులను నేటి కాలానికి అనుసంధానిస్తూ దానిలోని పరమార్ధాన్ని విద్యార్థులకు తెలియజేస్తూ ఉత్తేజపరిచారు. తదుపరి కళాశాల చైర్మన్ డాక్టర్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ మాట్లాడుతూ విజ్ఞాన శాస్త్రాన్ని ప్రస్తుత కాలంలో అవలంబిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సైబర్ సెక్యూరిటీల వాడకంలో ఎలా ఉపయోగిస్తున్నామో మరియు వాటి ఉపయోగాలను చక్కగా వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ మన జీవన మనుగడలో విజ్ఞాన శాస్త్రానికి ఉన్న గొప్పతనాన్ని ఉదాహరణలతో వివరించారు. కళాశాల మేనేజ్మెంట్ రెప్రజెంటేటివ్ కె శ్రీకాంత్ రెడ్డి ఏవో డాక్టర్ కె మనోహర్ రెడ్డి విజ్ఞాన శాస్త్రాన్ని ఉపయోగించుకొని సమాజానికి ఉపయోగపడే కొత్త ఆవిష్కరణలను రూపొందించాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలు, పోస్టర్ లు , ఫేస్ పెయింటింగులు అతిథులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ పోటీలలో గెలుపొందిన వారికి అతిథులచే బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ డాక్టర్ టి. లక్ష్మీ నరసప్ప, కోఆర్డినేటర్ డాక్టర్ ఎం వాసుదేవరెడ్డి , బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# భాష్యం స్కూల్లో సైన్స్ దినోత్సవం

**కొత్తపేట (నవభూమి ప్రతినిధి)ఫిబ్రవరి28 :**ప్రతి విద్యార్థి విద్య-వైజ్ఞానికంగా ఎదగాలి భావితరాలకు మంచి విజ్ఞానదాయకమైన ఎన్నెన్నో విషయాలు తెలియజేయాలని విశ్రాంత విద్యాశాఖ అధికారి వై సత్తిరాజు గారు అన్నారు. ఈరోజు జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక భాష్యం స్కూల్లో విద్యార్థులు అనేకరకములైన సైన్స్ పరికరాలను తయారు చేసి ప్రదర్శన ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో భాష్యం జోనల్ జే.శ్రీనివాస్ గారు,భాష్యం స్కూల్ ప్రిన్సిపాల్ ఎం.లోకేశ్వరరావు, చాంప్స్ ప్రిన్సిపల్ ఎన్.రమాజ్యోతి ,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రజల్ని మధ్యలోనే డ్రాప్ అవుట్ చేసే పార్టీ వైసీపీనే

### రాష్ట్ర ప్రజలకు అండగా ఉండేది కూటమి ప్రభుత్వమే

### అందుకనుగుణంగానే బడ్జెట్ రూపకల్పన జరిగింది

### రాష్ట్ర బడ్జెట్ పై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పందన



**అనంత పురం ఫిబ్రవరి 28 నవ భూమి :**ప్రజల్ని మధ్యలోనే డ్రాప్ అవుట్ చేసి తమ స్వార్థం చూసుకునే పార్టీ వైసీపీ మాత్రమేనని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వ్యాఖ్యానించారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ 3లక్షల 22 వేల కోట్లతో బడ్జెట్ ప్రవేశ పెట్టడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యం కల్పిస్తూ ఈ బడ్జెట్ ఉందని ఆయన వ్యాఖ్యానించారు. ముఖ్యంగా సూపర్ సిక్స్ పథకాల హామీలు అమలు దిశగా ఈ బడ్జెట్ ఉందన్నారు. ఇన్ని రోజులు సూపర్ సిక్స్ ఎక్కడ అని విమర్శలు చేసిన వైసీపీ నాయకులు ఇప్పుడు ఏం సమాధానం చెబుతారని ఆయన ప్రశ్నించారు. వ్యవసాయ రంగానికి ప్రాధాన్యమిస్తూనే..పరిశ్రమలు ఇతర వాటికి బడ్జెట్లో నిధులు కేటాయించారని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. గత ఐదేళ్లలో ఆర్థిక వ్యవస్థ రాష్ట్రంలో చిన్న భిన్నమైందని..దీనిని సరి చేస్తూ రాష్ట్రాన్ని పునర్నించేలా బడ్జెట్ ఉందని ఆయన వ్యాఖ్యానించారు. పేద మధ్యతరగతి వర్గాల ఆకాంక్షకు అనుగుణంగా నిధుల కేటాయింపులు జరిగాయన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, రైతులు, మహిళల కు ఇచ్చిన హామీలు నెరవేర్చే దిశగా ఈ బడ్జెట్ ఉందన్నారు. అన్నదాత సుఖీభవతో పాటు అమ్మకు వందనంకు నిధులు కేటాయించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. విద్య, వైద్యానికి కూడా తగిన ప్రాధాన్యమిచ్చారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. బీసీ సంక్షేమానికి ఏకంగా 47 వేల కోట్ల 456 కోట్లు కేటాయించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి బీసీల పక్షపాతిగా ఉందని అందుకనుగుణంగానే బడ్జెట్లో కేటాయింపులు ఉన్నాయని అన్నారు. పట్టణాభివృద్ధికి 13వేల 862 కోట్లు కేటాయించడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. టిడ్కో ఇళ్లకు కూడా ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని..అసలైన లబ్ధిదారులకు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో ప్రజలకు ఇచ్చిన హామీలు కూడా నెరవేర్చే దిశగా బడ్జెట్ ఉందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

# తొలిసారిగా తెలుగు భాష పరిరక్షణకు బడ్జెట్‌లో కేటాయింపులు

### కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**నెల్లూరు,ఫిబ్రవరి 28,(నవభూమి)::** తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 2025 - 26 బడ్జెట్‌లో అభివృద్ధి,సంక్షేమంతో పాటు హామీల అమలుకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. వ్యవసాయ రంగాన్ని ఆదుకుంటాం అన్న ఎన్నికల నినాదాన్ని బడ్జెట్లో కేటాయింపుల ద్వారా ఆచరణలో అమలు చేసి చూపించారని ఆమె హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా మార్చేలా జలవనరుల శాఖకు అధిక కేటాయింపులు చేశారన్నారు.బీసీల సంక్షేమానికి సబ్ ప్లాన్ తో పాటు ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ వర్గాల అభివృద్ధికి బాటలు వేశారని ఆమె ప్రశంశించారు. ఆంధ్రప్రదేశ్ బడ్జెట్‌లో తొలిసారిగా తెలుగు భాషకు రాష్ట్ర ప్రభుత్వం 10కోట్లు కేటాయించడంపై ఆమె ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని అభినందించారు. విద్య,వైద్యం, పారిశ్రామిక రంగాలకు పెద్ద పీట వేస్తూనే మరో వైపు పేదలు, మధ్య తరగతి వర్గాల ప్రజల సంక్షేమానికి బాటలు వేసి అన్ని వర్గాలకు సమన్యాయం చేసేన బడ్జెట్ అని తమ అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక,వ్యవసాయ శాఖ మంత్రులు పయ్యావుల కేశవ్,అచ్చెం నాయుడులకు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అభినందించారు.

# కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్ అద్భుతంగా ఉంది

### అభివృద్ధి,సంక్షేమంతోపాటు హామీల అమలుకు బడ్జెట్‌లో ప్రాధాన్యత

### నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి



**నెల్లూరు,ఫిబ్రవరి28, నవభూమి)** ::ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రవేశపెట్టిన 2025-26 పూర్తిస్థాయి బడ్జెట్ అన్ని వర్గాల ఆకాంక్షలను ప్రతిబింబిస్తోందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర పునఃనిర్మాణం దిశగా రూ. 3.22 లక్షల కోట్లతో అభివృద్ధి,సంక్షేమమే ఎజెండాగా బడ్జెట్ కేటాయింపులు కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుకి,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి,ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అన్నదాత సుఖీభవ,తల్లికి వందనం పథకాలకు భారీ కేటాయింపులు చేయడం సంతోషదగ్గ విషయమన్నారు. వ్యవసాయశాఖ బడ్జెట్ రూ. 48,340 కోట్లు కేటాయించడం ద్వారా ఇది రైతు పక్షపాత ప్రభుత్వమని నిరూపించిందన్నారు. వ్యవసాయంపై ప్రధానంగా ఆధారపడిన నెల్లూరు జిల్లాలో లక్షలాదిమంది రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా మార్చేలా జలవనరుల శాఖకు రూ. 18,020 కోట్లు అధిక కేటాయింపులు చేయడం హర్షించదగ్గ విషయమని ప్రస్తావించారు. బీసీల సంక్షేమానికి సబ్ ప్లాన్ ద్వారా బడ్జెట్ లో 23,260 కేటాయించడం సంతోషంగా ఉందన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల అభివృద్ధికి బాటలు వేశారని, ఆరోగ్యశాఖకు రూ. 19,265 కోట్లు, పాఠశాల విద్యకు రూ. 31,806 కోట్లు, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధికి రూ. 18,848 కోట్లు, పురపాలన శాఖకు బడ్జెట్?లో రూ. 13,862 కోట్లతో ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. అభివృద్ధి ఫలాలు అందరికీ అందేలా కేటాయింపులు చేయడం కూటమి ప్రభుత్వానికే సాధ్యమైందని కొనియాడారు.

# ఘనంగా టిడిపి నేత నెక్కలపూడి సురేష్ జన్మదిన వేడుకలు

### అత్యంత వైభవంగా టిడిపి జిల్లా నాయకులు తాళ్లగోకవరం టిడిపి నేత సురేష్ జన్మదిన వేడుకలు



**దెందులూరు ఫిబ్రవరి 28 :**దేవుడు ఆస్తి, అంతస్తు మరియు అందం అందరికి ఇస్తాడు కానీ మంచి వ్యక్తిత్వం ,గొప్ప మనసు కొందరికే ఇస్తాడని అలాంటివారిలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తాళ్ల గోకవరం గ్రామ ప్రముఖులు నెక్కలపూడి సురేష్ అని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత శివమణి గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వివాద రైతులు తెలుగుదేశం పార్టీ అభివృద్ధి సంక్షేమానికి నిరంతరం పనిచేసే సురేష్ జన్మదిన సందర్భంగా శివమణి గౌడ్ కేక్ కట్ చేసి సురేష్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు సురేష్ గురించి మాట్లాడుతూ ఈయనకు కులం వుండదు కష్టమే ఈయన కులం తెలుగుదేశం పార్టీ అభివృద్ధి సంక్షేమం ప్రజలందరూ అభివృద్ధి సురేష్ లక్ష్మణ్ పలువురన్నారు సురేష్ కు మతం వుండదు మానవత్వమే తన మతం..ప్రాంతం వుండదు పరోపకారమే తన ప్రాంతీయవాదం..ఆఖరికి కష్టం అంటే శత్రువుకి కూడా మంచి చేసేంత గొప్ప మనసు మీలాంటి వ్యక్తులు ఎప్పుడూ బాగుండాలి అప్పుడే పదిమంది బాగుంటారని మీ భవిష్యత్తు మరింత శోభాయమానంగా, ఉన్నతంగా, మీరు మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించి, సమున్నతంగా, సంపూర్ణ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళు సంతోషంగా వుండాలని ఆశిస్తూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతున్నామని పలువురు టిడిపి నేతలు తెలిపారు.

# కోవూరు అభివృద్ధికి సహకరించండి

## మంత్రి నారా లోకేష్‌కు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి విజ్ఞప్తి



నెల్లూరు,ఫిబ్రవరి 28,(నవభూమి)::ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 2025-26 బడ్జెట్ సమావేశాల సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కొద్దిసేపు మాట్లాడారు.శుక్రవారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా అసెంబ్లీకి వెళ్లిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి.. ఈ సందర్భంగా అసెంబ్లీ లాబీలో నారా లోకేష్‌ను కలిశారు.ఈ సందర్భంగా బడ్జెట్ కేటాయింపులపై వారు మాట్లాడారు. కోవూరు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి, పెండింగ్ ప్రాజెక్టులను మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లారు.కోవూరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా వివిధ అంశాలను ఆమె నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లారు.

# ఉరుకుంద ఈరన్న స్వామివారికి లక్ష పుష్పార్చన పూజలు



కౌతాళం, ఫిబ్రవరి28(నవభూమి): అమావాస్య సందర్భంగా శుక్రవారం డిప్యూటీ కమిషనర్ శ్రీ మేడేపల్లి విజయరాజు సమక్షంలో భక్తులచే ఉరుకుంద ఈరన్న స్వామివారికి లక్ష పుష్పార్చన పూజ కార్యక్రమం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులతో ఆలయ ప్రాంగణం కిట కిటలాడింది.

# నేడు పెన్షన్లు పంపిణీ ఎండిఓ రాజ్యలక్ష్మి



కొరిశపాడు, ఫిబ్రవరి 28 (నవభూమి) రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కొరిశపాడు మండలంలోని పెన్షన్ దారులకు శనివారం ఉదయం 7 గంటల నుండి పెన్షన్లు పంపిణీ ప్రక్రియ జరుగుతుందని ఎండిఓ రాజ్యలక్ష్మి శుక్రవారం తెలిపారు. మండలంలో 7,225 మంది లబ్ధిదారులకు 2 కోట్ల 92 లక్షల 21 వేలు పెన్షన్ నగదును పంపిణీ చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. పెన్షన్ పంపిణీ ప్రక్రియలో 138 మంది ఉద్యోగస్తులు పాల్గొంటున్నట్లు ఎండిఓ చెప్పారు. గత నెలలో పెన్షన్ తీసుకోని వారు ఈ నెలలో రెండు నెలలు కలిపి తీసుకోవచ్చని ఆమె తెలియజేశారు.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి



బాపట్ల -నవభూమి:బాపట్ల జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,బాల్య మరియు కౌమర కార్మిక వ్యవస్థ చట్టం 2016 ప్రకారం 18 సంవత్సరాల వయస్సు లోపల ఉన్న బాల బాలికలు ఎవరూ కూడా పని ప్రదేశాలలో ఉండకూడదని,అలా ఎవరైనా పిల్లలను పనిలో పెట్టుకున్నట్లయితే వారిపై బాల కార్మిక చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ జె.వెంకట మురళి తెలియజేశారు. ఈ సందర్భంగా బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు గోడ పత్రికను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ డి.వి శివప్రసాద్, బాపట్ల అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ శ్రీమతి సాయి జ్యోతి,సిఫార్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ కోఆర్డినేటర్ బడుగు కిషోర్ పాల్గొన్నారు.

# న్యాయవాదుల భవిష్యత్తుకు విఘాతం కలిగే చట్టాలను రద్దు పరచండి

## ఆత్మకూరులో విధులు బహిష్కరించి నిరసన తెలిపిన న్యాయవాదులు



ఆత్మకూరు నవభూమి :శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆత్మకూరు పట్టణంలో కోర్టు ఆవరణ నందు విధులు బహిష్కరించి న్యాయవాదులు నిరసన తెలిపారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం తెచ్చిన చట్ట సవరణ బిల్లు ద్వారా న్యాయవాది వృత్తిలో ఉన్న తమకు ఇబ్బంది కలిగించే విధంగా ఉన్నందున రాష్ట్ర బార్ కౌన్సిల్ పిలుపుమేరకు ఆత్మకూరు పట్టణంలోని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తాము నిరసన తెలుపుతున్నామని వారు తెలిపారు. గత మూడు రోజులుగా జరుగుతున్న విధుల బహిష్కరణ కార్యక్రమం శుక్రవారం కూడా నిర్వహించారు. న్యాయవాదులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన చట్టాలకు వ్యతిరేకంగా నిరసన తెలియ చేశారు.. ఆత్మకూర్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో కోర్టు ఎదుట తమ నిరసనలు తెలియపరిచారు.. కేంద్ర చట్టాన్ని రద్దు పరచాలని న్యాయవాదుల స్వేచ్ఛకు భంగం కలిగించకుండా వృత్తిపరమైన రక్షణ కలిగించేలా చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరే కంగా నినాదాలు చేశారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన చట్టం వల్ల విదేశీయులు భారతదేశంలో విదేశీ కంపెనీలకు మనదేశంలో ప్రాక్టీస్ కల్పించే అవకాశం ఇచ్చి పలు కేసులను వారే వాదించవచ్చని కార్పొరేట్ చట్టాలకు అవకాశం కల్పించడం వలన తాము నష్టపోతామని అన్నారు .వెంటనే ఈ చట్టాన్ని రద్దు పరచాలని తమకు స్వేచ్ఛగా ఉండే విధివిధానాలు తీసుకురావాలని కోరారు.. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు బార్ కౌన్సిల్ అధ్యక్షులు సిరాజుద్దీన్. సెక్రెటరీ ఖాజా రసూల్. సీనియర్ న్యాయవాదులు ఎల్వి రమణయ్య, షేక్ నజీర్, కెవి శేషారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలకు అండ తెలుగుదేశం జండా అని నిరూపించిన చంద్రబాబు

## ముస్లిం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రఫీ



గుంటూరు, ఫిబ్రవరి 28 (నవ భూమి) జనరంజకమైన బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ చరిత్ర బడ్జెట్లో 2025 నందు అల్పసంఖ్యాక వర్గాల (మైనారిటీల) బడ్జెట్ కొరకు 5434 కోట్లు కేటాయించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ కి, మైనారిటీ న్యాయ శాఖ మంత్రి ఫారుక్ కి, రాష్ట్ర మైనార్టీ సలహాదారులు షరీఫ్ కి ధన్యవాదాలు తెలియజేసిన ముస్లిం సంక్షేమ సంఘం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ రఫీ ఈసందర్భంగా రఫీ మాట్లాడుతూ ఇది జనరంజకమైన బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ఈ బడ్జెట్ దోహదపడుతుంది అన్నారు. మైనార్టీల అభివృద్ధికి ఎన్నడూ తెలుగుదేశం పార్టీనే ఆదుకుంటుంది అని గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉర్దూ యూనివర్సిటీ కి 2000 ఎకరాలలో ఏర్పాటు,నాంపల్లిలో హాజ్ హౌస్ నిర్మాణం, పాతబస్తీ అభివృద్ధికి నిధులు కేటాయించి అభివృద్ధి చేయడం, ప్రస్తుతం కడపలో హాజ్ హౌస్ 90% పూర్తి చేయడం జరిగింది.ఇమామ్ మౌజన్ లకు జీతాలు మొదలుపెట్టింది టీడీపీ పార్టీనే అంతేకాక ముస్లిం వెనుకబడిన వారినీ దుకాణ్ మకన్, ఆదరణ పథకం,మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసింది టీడీపీనే షాదిఖానా,ఖాభారస్తాన్ లకు నిధులు కేటాయించి అభివృద్ధికి ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర చరిత్రలో 5434 వేల కోట్ల బడ్జెట్ కేటాయించడమే దానికి నిదర్శనమని ఈ సందర్భంగా తెలియజేశారు.రేపటి నుండి మొదలుకాబోతున్న రంజాన్ మాసంలో ముస్లిం ఉద్యోగులు 1గంట ముందే ఆఫీస్ల నుండి పోవుటకు అనుమతించబడింది.నమాజ్ కొరకు మసీద్ లలో అవసరమైనా ఏర్పాటు చేయాలనీ అధికారులకు ఆదేశాలు జారిచేయటం ఎంతో సంతోషదాయకంమని ముస్లిం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రఫీ %చీణా% ప్రభుత్వనికి కృతజ్ఞతలు తెలియజేసారు.

# ఉత్సాహంగా వాలీబాల్ పోటీలు ప్రేక్షకులు కేరింతలు





ఉప్పలగుప్తం (నవ భూమి) :అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఉప్పలగుప్తం మండలం గొల్లవిల్లి జిల్లా పరిషత్ పాఠశాల నందు మూడో రోజుగా అరిగెల శ్రీ రంగయ్యఅసోసియేషన్ ఆధ్వర్యంలో గొల్లవిల్లి జడ్ పి హైస్కూలు ఆవరణలోజరుగుతున్న వాలీబాల్ పోటీలు మూడవ రోజుశుక్రవారం రసవత్తరంగా సాగాయి. ఇండియన్ బ్యాంకు వెర్సస్ కేరళ ఇన్కం టాక్స్ వెర్సస్ బెంగుళూరు ఇండియన్ బ్యాంకు వెర్సస్ హూపర్స్ జి ఎస్ టి వెర్సస్ బెంగుళూరు ఇన్ కం టాక్స్ వెర్సస్ కేరళ జట్ల మధ్య హోరా హోరీగా మేచ్ జరిగింది.బాల్ క్రింద పడకుండా ప్రేక్షకులను రంజింప చేసేవిధంగా ఆటగాళ్లు క్రీడా ప్రతిభను కనపరిచారు. ప్రేక్షకులు గ్యాలరీ నిండిపోయిచాలామంది రోడ్లపైనే నిలబడి పోయారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పోటీలను తిలకించారు. నాయకులకు ప్రత్యేక స్టేజి ఏర్పాటు చేసారు. అసోషియేషన్ అధ్యక్షులు దేశంశెట్టి లక్ష్మినారాయణ స్వాగత ఏర్పాట్లు చేపట్టారు.సబ్ ఇన్స్పెక్టర్ రాజేష్ ఆధ్వర్యంలో పోలీసులు బారిగా భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. జిల్లా నుండే కాక ఇతర ప్రాంతాలనుండి కూడా క్రీడాభిమానులు విచ్చేసి పోటీలను తిలకించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ముఖ్య సలహాదారులు అరిగెల నానాజీ, పివిటీ గొల కోటి పనింద్ర, ఉపాధ్యక్షులు మద్దింశెట్టి సురేష్, సెక్రెటరీ అరిగెల నరేష్, సలాది నాగరాజు, చిక్కం ఉమేష్, గుత్తాల సుభాష్ చంద్రబోస్, కార్యవర్గ సభ్యులు గుర్రాల బుజ్జి, చిక్కం కాసు, అరిగెల సురేష్, తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులందరూ వినియోగించుకోవాలి

## నెల్లూరు జాయింట్ కలెక్టర్ కార్తీక్



నెల్లూరు,ఫిబ్రవరి 28,(నవభూమి): :ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించు కోవలసిందిగా జాయింట్ కలెక్టర్ కార్తీక్ కోరారు.ధాన్యం రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధరకు విక్రయించుకునేందుకు అనుకూలంగా జిల్లాలో 298 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశా మన్నారు.నెల్లూరు రూరల్ మండలం కలివేలిపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నందు ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం జాయింట్ కలెక్టర్ తనిఖీ చేశారు.కొనుగోలు కేంద్రంలో రైతులకు అవసరమైన సదుపాయాలు, తేమ శాతాన్ని పరీక్షించే పరికరాలు,సరిపోవు గోతపు సంచులు, హమాలీలు తదితర విషయాలను పరిశీలించి రైతులతో ముఖాముఖి మాట్లాడారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ దళారుల బారిన పడి రైతులు మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించి ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధరను పొందవలసిందిగా రైతులకు సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని, రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని కోరారు. ఈ సందర్భంగా కలివేలిపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘానికి వే బ్రిడ్జి,అదనపు గిడ్డంగి ఏర్పాటు చేయవలసిందిగా రైతులు కోరగా తగు ప్రతిపాదనలు పంపవలసిందిగా డిసిఒకు సూచించారు.అదేవిధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల సక్రమ నిర్వహణకు సహకార, పౌర సరఫరాల,వ్యవసాయ అధికారులు సంయుక్తంగా కృషి చేయవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహకార శాఖ అధికారి గురప్ప,పౌర సరఫరాల సంస్థ డి యం అర్జున్ రావు,డీఎస్ఓ అంకయ్య,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బాలసదనంలో తల్లిదండ్రులులేని చిన్నారికి పుట్టినరోజు వేడుకలు చేసిన యోగ టీచర్ కొత్తపల్లి రమ్య తులసి





**దెందులూరు ఫిబ్రవరి 28 :**తల్లిదండ్రులు బంధువులు అయినవారు ఎవరు లేరని బాలికల అధైర్య పడవద్దని పట్టుదల క్రమశిక్షణ నిరంతర సాధనత బాగా విద్య అభ్యసిస్తే మనం ఉన్నత స్థానాల్లో ఉండి అందరూ ఉన్నదానికన్నా పై స్థానంలో ఉన్నట్లు అని దెందులూరు కు చెందిన యోగా శిక్షణ ట్రైనర్ కొత్తపల్లి రమ్య తులసి అన్నారు. దెందులూరు లోనిబాలసదనంలో ఆశ్రయం పొందుతున్న దెందులూరు స్థానిక బాలికోన్నత పాఠశాలలో ఏడో తరగతి విద్యను అభ్యసిస్తున్న సాక్షి అనే బాలిక జన్మదిన వేడుకలు పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. కుటుంబ సభ్యుల. బంధువుల ఆసరా లేక నిస్సహాస్థితిలో ఉన్న పరిస్థితిని గమనించిన బాలసదనం యోగ టీచర్ కొత్తపల్లి రమ్య తులసి సాక్షి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించింది. సాక్షికి పుట్టినరోజు కేక్ కట్ చేయించి, ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో ఐకమత్యం ఏకత్వం చిన్ననాటి నుంచి అలవాటు చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎంలు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మణికంఠకు క్విజ్ పోటీల్లో జిల్లా ఫస్ట్



**దెందులూరు. ఫిబ్రవరి28 :**విద్యార్థుల్లో పోటీతత్వం పరిశీలన నిరంతర సాధన ఉండాలని వృక్ష శాస్త్రవేత్త పద్మశ్రీ నాగేశ్వరరావు అన్నారు.జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా నిర్వహించిన జిల్లాస్థాయి క్విజ్ పోటీలలో జూనియర్స్ విభాగం లో 20 మంది విద్యార్థులు పాల్గొన్నారు వారిలో దెందులూరు గారపాటి హైమావతి దేవి ఉన్నత పాఠశాల ప్లస్ విద్యార్థి పి మణికంఠ కు జిల్లా ఫస్ట్ ప్రైస్ సాధించారు శుక్రవారం ఏలూరు ఈదర సుబ్బమ్మ దేవి స్కూల్లో జరిగిన కార్యక్రమంలో మూడు వేల రూపాయలు నగదు బహుమతి ప్రశంస పత్రాన్నిసర్వ ప్రథముడిగా నిలిచిన మణికంఠకు వృక్ష శాస్త్రవేత్త పద్మశ్రీ నాగేశ్వరరావు అందజేశారు. భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్త అవుతానని జిల్లా ఫస్ట్ సాధించిన విద్యార్థి మణికంఠ అన్నారు. జిల్లా ఫస్ట్ విజయం సాధించిన విద్యార్థి మణికంఠ గైడ్ టీచర్ కళ్యాణిని అతిథులు అభినందించారుఈ కార్యక్రమంలో %బూూ% అసిస్టెంట్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ పంకజ్ కుమార్ , డిస్ట్రిక్ట్ సైన్స్ ఆఫీసర్ సోమయాజులు , గైడ్ టీచర్ బీ ఏస్ ఎన్ కె కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ నాయకులు కామన ప్రభాకరరావుకు పదవి పట్ల హర్షం



**అమలాపురం ఫిబ్రవరి 28. నవభూమి ప్రతినిధి.:** అంబెద్కర్ కోనసీమ జిల్లా డి సి సి పార్మర్ అధ్యక్షులు కామన ప్రభాకర రావును ఆంధ్ర రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు గా నియమించడం పట్ల కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంతోషాన్ని వ్యక్తం చేసారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ఆయన నాయకత్వంలో బలోపేతం కాగలదనే ఆశాబవాన్ని వ్యక్తంచేశారు. నాయకులు బి జె రెడ్డి బాబు . పేరి శర్మ గెడ్డం సురేష్ బాబు డాక్టర్ దేవరపల్లి రాజేంద్ర బాబు. అయితాబత్తుల సుబాషిణి . వంటెద్దు బాబి . సుగ్గు ప్రసాద్. వానరాసి దుర్గారావు . పళ్ల నానాజీ . మహబూబ్ షకిలా . అప్పన రామకృష్ణ. లతీప్ ఖాన్. తదితరులు హర్షం వ్యకక్త పరిచారు.

# ఇది దగా కోరు! దివాలకోరు బడ్జెట్

- ◆ ఇది సంక్షేమ బడ్జెట్ కాదు సంక్షోభ బడ్జెట్ ◆ బడ్జెట్ కేటాయింపుల్లో వెనుకబడిన ప్రకాశం జిల్లాకు అన్యాయం
- ◆ పేదలు, రైతులు, మహిళలు, నిరుద్యోగుల వ్యతిరేక బడ్జెట్ ◆ షేక్ సైదా అధికార ప్రతినిధి,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



**ఒంగోలు, ఫిబ్రవరి 28 (నవ భూమి )** కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయి తొలి బడ్జెట్ దగా కోరు ,దివాలా కోరు బడ్జెట్ అని, సంక్షేమ బడ్జెట్ కాదు సంక్షోభ బడ్జెట్అని, పేదలు ,రైతులు, మహిళలు, నిరుద్యోగుల వ్యతిరేక బడ్జెట్ సంఖ్య ఘనం – కేటాయింపులు శూన్యం. – అంతా అంకెల గారడి – అభూత కల్పన. దశ – దిశ లేని.. పస లేని బడ్జెట్ ఇది, రాష్ట్రం గుల్ల.. బడ్జెట్ అంతా డొల్ల. ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా, ఎన్నికల వాగ్దానాలను పూర్తిగా విస్మరించారు. సూపర్ సిక్స్ పథకాలకు పంగనామాలు పెట్టారు. ఇతర హామీలకు ఎగనామం పెట్టారని వెనుకబడిన ప్రకాశం జిల్లా కు బడ్జెట్ కేటాయింపుల్లో అన్యాయం చేశారని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా తీవ్రంగా విమర్శించారు. ఇది మంచి ప్రభుత్వం కాదు. ముంచే ప్రభుత్వం అని తొలి బడ్జెట్తోనే నిరూపితం అయ్యిందని,సూపర్ సిక్స్ పథకం కాస్త సూపర్ ఫ్లాప్. అయిందని, అన్నదాత సుఖీభవ పథకానికి కేవలం రూ.6,300 కోట్లు కేటాయించడం అరకొరనేఅని, పీఎం కిసాన్ పథకం నుండి సంవత్సరానికి 6000 తో కలిపి 20,000 ఇస్తామని చెప్పినటువంటి ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం గత నెలలో తన వాటాగా 2000 రూపాయలు రైతుల అకౌంట్లో జమ చేసిందని, రాష్ట్రంలో 54 లక్షల మంది రైతులు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు ఈ పథకాన్ని అమలు చేస్తారని ఎదురుచూస్తున్నారని సైదా తీవ్రంగా విమర్శించారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు అల్లాడుతుంటే ముష్టి రూ.300 కోట్లు ధరల స్థిరీకరణ నిధికి ఇవ్వడం ద్రోహమే నని, చెత్త ఎత్తేసి పథకం స్వచ్ఛ్ ఆంధ్ర పథకాని 800 కోట్లు కేటాయించి తద్వారా రైతుల్ని అవమాన పరచడమైనని ఆయన అన్నారు .తల్లికి వందనం పథకానికి నిధుల్లో కోత పెట్టారని.రాష్ట్రంలో 84 లక్షల మంది విద్యార్థులకు కావాల్సింది రూ.12,600 కోట్లు అయితే.రూ.9,407 కోట్లు మాత్రమే కేటాయించారు. అంటే దాదాపు రూ.3 వేల కోట్ల మేర విద్యార్థుల సంఖ్య తగ్గించదలుచుకున్నారా ? అని ఆయన ప్రశ్నించారు.దీపం 2 పథకానికి ఏడాదికి అవసరం అయిన నిధులు సంఖ్య రూ.4500 కోట్లు. బడ్జెట్లో ఉచిత సిలిండర్ల పథకానికి కేటాయింపులు రూ.2601 కోట్లు. కోటిన్నర లబ్ధిదారులు ఉండగా సగం మేర కోత పెట్టదలుచుకున్నారా ? మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఊసే లేదు. రూ.3 లక్షల కోట్ల బడ్జెట్ లో నెలకు రూ.350 కోట్లు కేటాయించే పథకానికి.నిధులు ఇవ్వడానికి కూటమి ప్రభుత్వానికి మనసు రాలేదని, నెలకు రూ.1500 ఇచ్చే మహాశక్తి పథకాన్ని మాయం చేశారని, కోటిన్నర మంది మహిళలను అన్యాయం చేశారని సైదా నిశితంగా విమర్శించారు. రూ.10 లక్షల వరకు ఉచిత రుణాలు అని చెప్పి ఒక్క రూపాయి కేటాయించకుండా డ్వాక్రా మహిళలను మోసం చేశారని నిరుద్యోగ భృతి పథకం ఊసే లేదు. జాబ్ క్యాలెండర్ ప్రస్తావనే లేదు.నిరుద్యోగ భృతి కింద నెలకు రూ.3 వేలు ఇస్తామని చెప్పి బడ్జెట్ లో , ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా 50 లక్షల మంది నిరుద్యోగులను మోసం చేశారని, ప్రభుత్వ ఉద్యోగులను వంచించారని సైదా అన్నారు.రాష్ట్ర రాజధానికి ఒక్క కేవలం 6000 కోట్ల రూపాయలు కేటాయించి అప్పులతోనే అమరావతి కట్టాలని చూడటం అవివేకానికి నిదర్శనం అని ,రాష్ట్ర ప్రజలను మోసం చేసి , ఎన్నికల హామీలను గాలికి వదిలేసి మసి పూసి మారేడు కాయ చేశారని, ఈ బడ్జెట్లో విజన్ లేదు, విజ్డం లేదు, కేవలం ఇంద్రజాలమే.మిషన్ లేదు మీనింగ్ లేదు కేవలం మహేంద్రజాలమేనని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా ఎద్దేవా చేశారు.

# సోలార్ విద్యుత్తు ఏర్పాటుపై ప్రజలకు అవగాహన కల్పించండి



### కమిషనర్ సూర్య తేజ

**నెల్లూరు,ఫిబ్రవరి 28,(నవభూమి)::**కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన సూర్య ఘర్ బిజిలి పథకంపై ప్రజలకు అవగాహన కల్పించి అతి తక్కువ ఖర్చుతో సోలార్ విద్యుత్ ను ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ వార్డు సచివాలయ ఎనర్జీ సెక్రటరీలకు సూచించారు.పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా కమిషనర్ శుక్రవారం 23వ డివిజన్ పడారుపల్లి,చలపతి నగర్,సుందరయ్య కాలనీలో పర్యటించారు.ఈ సందర్భంగా వివిధ అంశాలపై కమిషనర్ స్పందిస్తూ రోడ్డుపై ట్రాఫిక్ కు ఇబ్బందికరంగా రోడ్డుపై నిలిపి ఉన్న పాత ఉపయోగంలో లేని వాహనములను వెంటనే పోలీసు వారి సహకారంతో తొలగించవలసినదిగా టౌన్ ప్లానింగ్ సిబ్బందిని ఆదేశించారు.రోడ్డుపై ఎత్తుగా ఉన్న పలకలను తొలగించి సమాంతరంగా చేయాలని ఇంజనీరింగ్ అధికారులను కమీషనర్ ఆదేశించారు.జెసిబిల సహాయంతో ప్రజలకు అసౌకర్యంగా ఉన్నటువంటి ఖాళీ స్థలలో ఉన్న పిచ్చి మొక్కలను యజమానులకు నోటీసులు ఇచ్చి వారి స్వంత ఖర్చులతో పరిశుభ్రంగా ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలని శానిటేషన్ సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు.జంక్షన్ పాయింట్ల వద్ద చిన్న లైట్లను తొలగించి అదే స్థానంలో పెద్ద హై మాక్స్ లైట్లు అమర్చాలని కమిషనర్ ఇంజనీర్ లైటింగ్ విభాగం వారికి సూచించారు.ఎనర్జీ సెక్రటరీకి సచివాలయ పరిధిలో ఇళ్లకు సోలార్ పలకలను ఏర్పాటు చేసుకునేలా ప్రజలకు చైతన్యం కలిగేలా అవగాహన కల్పించాలని సూచించారు.అలాగే పడారుపల్లి వద్ద ఉన్న పార్కును పరిశీలించి అక్కడ నూతనంగా ఏర్పాటు చేసిన జిమ్ పరికరాలను పరిశీలించారు.అనంతరం ఇంజనీరింగ్ సిబ్బందికి పార్కు నిర్వహణ,రక్షణ కోసం వాచ్మెన్ ను నియమించి పార్కు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.శానిటేషన్ సిబ్బంది చేత పార్కు మొత్తం శుభ్రం చేయవలసిందిగా అలాగే అడిషనల్ డైరెక్టర్ హార్టికల్చర్ ప్రదీప్ కుమార్



ని గ్రీనరీ కొరకు చెట్లు నాటించమని సూచించారు.పడారు పల్లి వద్ద పందులు, కుక్కల వల్ల ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా తగు చర్యలు తీసుకోమని సూచించారు.సుందరయ్య కాలనీ నేషనల్ హైవే వద్ద పెద్ద కాలువ పారుదలకు ఇబ్బందికరంగా ఉన్న దగ్గర నేషనల్ హైవే అధికారుల ద్వారా సులభంగా నీరు వెళ్లేందుకు తగిన చర్యలు తీసుకుంటామని స్థానిక ప్రజలకు తెలియజేశారు.డివిజన్ పరిధిలో పాడైన డస్ట్ బిన్ లను తొలగించి వాటి స్థానంలో కొత్త డస్ట్ బిన్లు ఏర్పాటు చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ శ్రీనివాసులరెడ్డి,ప్రజా ప్రతినిధులు, సూపరింటెండెంట్ ఇంజనీర్ రామ్మోహన్ రావు, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య,డిప్యూటీ కమిషనర్ చెన్నుడు,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శేషగిరిరావు,వెటర్నరీ డాక్టర్ మదన్ మోహన్, అడిషనల్ డైరెక్టర్ హార్టికల్చర్ ప్రదీప్ కుమార్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ప్రసాదు, ముజాహిద్దీన్,రెవిన్యూ ఆఫీసర్ ఇనాయతుల్లా, సర్వేయర్ కామేశ్వరరావు,సచివాలయ కార్యదర్శులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఇది నిర్మాణాత్మకమైన బడ్జెట్

### బాపట్ల ఏమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు



**బాపట్ల -నవభూమి:** నిర్మాణాత్మకమైన అభివృద్ధిని కాంక్షించే విధంగా ప్రభుత్వం బడ్జెట్ పెట్టిందని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి బడ్జెట్ జన రంజకంగా ఉందని కొనియాడారు. ప్రజల ఆలోచనలు, ఆకాంక్షలు ఈ బడ్జెట్ లో అద్భుతంగా ఆవిష్కృతం అయ్యాయని అన్నారు. అభివృద్ధి, సంక్షేమంతోపాటు హామీల అమలుకు బడ్జెట్ లో అధిక ప్రాధాన్యత ఇచ్చారని నరేంద్ర వర్మ పేర్కొన్నారు. అన్నదాతల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించిందని తెలిపారు. వ్యవసాయ రంగానికి బడ్జెట్ కేటాయింపులే నిదర్శనమని అన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా అమ్మకు అగ్ర తాంబూలం ఇచ్చారని నరేంద్ర వర్మ పేర్కొన్నారు. రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసేలా శజలవనరుల శాఖకు అధిక కేటాయింపులు చేశారని వెల్లడించారు. బీసీల సంక్షేమానికి సబ్ ప్లాన్, అలాగే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల అభివృద్ధికి పెద్దపీట వేశారని గుర్తు చేశారు. మత్స్యకారుల జీవన స్థితిగతులను మెరుగుపరిచేందుకు వేట విరామ సమయంలో వారికి అందించే జీవన భృతిని పదివేల నుండి 20 వేల రూపాయలకు పెంచటం సంతోషకరమని నరేంద్ర వర్మ అన్నారు. బాపట్ల నియోజకవర్గంలోని తీర ప్రాంత గ్రామాల మత్స్యకారులకు ఈ పథకం ఎంతో అండగా ఉంటుందని పేర్కొన్నారు. అన్ని వర్గాలకు, అన్ని రంగాలకు కూటమి ప్రభుత్వ తొలి బడ్జెట్ ద్వారా అనుకూలమైన స్పందన వస్తుందని నరేంద్ర వర్మ చెప్పారు. బాపట్ల జిల్లా కేంద్రంలో కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేయాలనే ఆలోచన హర్షణీయమని అన్నారు. ఉద్యాన పంటలకు ఊతమిచ్చేలా ప్రభుత్వం ఈ బడ్జెట్ లో రూపకల్పన చేసిందని చెప్పారు. సూపర్ సిక్స్ హామీల అమలుకు ఈ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని నరేంద్ర వర్మ అన్నారు. బడ్జెట్ కేటాయింపుల ద్వారా అన్ని వర్గాల్లో కూటమి ప్రభుత్వానికి ఆదరణ లభిస్తుందని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని పథకాలు చేసే దిశగా ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని నరేంద్ర వర్మ తెలిపారు. ప్రజా ఆమోదయోగ్యమైన బడ్జెట్ ను అమలు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, మంత్రులకు బాపట్ల నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ పేర్కొన్నారు.

## దయబాబు జన్మదిన వేడుకలు





**బాపట్ల - నవభూమి** : తెలుగు దేశం పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి తానికొండ దయబాబు జన్మదిన వేడుకలు బాపట్ల టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. పార్టీ నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. సీనియర్ నాయకునిగా మంతి వాగ్ధాటిగా పేరున్న దయాబాబుకు జిల్లా వ్యాప్తంగా పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీలో పదవులు అశించకుండా నిస్వార్ధంగా పార్టీకి పనిచేయటమే కర్తవ్యంగా పెట్టుకున్న వ్యక్తిగా దయాబాబుకు పేరుంది. త్వరలో ప్రకటించనున్న నామినేటెడ్ పదవుల్లో దయాబాబుకు సముచిత పదవి దక్కుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. దయాబాబుకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో టీడీపీ నాయకులు మందపాటి ఆంద్రేయ, తెలుగుయువత బాపట్ల పార్లమెంట్ కార్యదర్శి అడే వంశీ, ఐనంపూడి షాలెంరాజు, కాగిత నాగభూషణకుమారి, చినబాబు, బడుగు నాగేశ్వరావు, శ్యాంసుందర్, యలమంద, పరిశా రమేష్, దగ్గుమల్లి రాణి, యోహెూను, ప్రసాదు, రవి తదితరులున్నారు.

# ఇది ప్రజా రంజక బడ్జెట్

◆ రాష్ట్ర బడ్జెట్‌పై మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కామెంట్స్..

◆ సామాన్యుల సంక్షేమానికి అత్యుత్తమ బడ్జెట్





**అనంత పురం ఫిబ్రవరి 28 నవభూమి :** అభివృద్ధి ,సంక్షేమం రెండు కళ్ళుగా భావించి రూపొందించిన సామాన్యుల సంక్షేమానికి ఇది అత్యుత్తమ బడ్జెట్ అని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అభివర్ణించారు. రాష్ట్ర అసెంబ్లీలో శుక్రవారం ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన రాష్ట్ర పూర్తిస్థాయి బడ్జెట్ పై వారు ఈ విధంగా స్పందించారు. ఇది ప్రజా రంజక బడ్జెట్ అని రాష్ట్ర అభివృద్ధికి సంక్షేమానికి రెండు కళ్ళు గా భావించి రూపొందించిన మంచి బడ్జెట్ అని అందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి ,రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావు కేశవ్ కి ,ఈ కూటమి ప్రభుత్వానికి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రవేశపెట్టిన మొట్టమొదటి పూర్తిస్థాయి బడ్జెట్ ఎంతో అద్భుతంగా ఉంది. ప్రజల అకాంక్షలను ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఈ బడ్జెట్ లో పొందుపరిచారు. అభివృద్ధి, సంక్షేమంతోపాటు సూపర్ సిక్స్ హామీల అమలుకు రూపొందించిన సూపర్ బడ్జెట్‌లి రైతే రాజు అనే నినాదాన్ని బడ్జెట్లో వ్యవసాయానికి అధిక కేటాయింపుల ద్వారా ఆచరణలో చూపించారు. అన్నదాత సుఖీభవలి పథకం అమలకు రూ.6300 కోట్లు, తల్లికి వందనంపథకాలకు రూ. 9407ఎల్ కోట్లు ఈ బడ్జెట్ కేటాయింపులే కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం .రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా మార్చేలా సాగునీటీ రంగానికి రూ.11,314కోట్లు అధిక కేటాయింపులు చేశారు. పోలవరం నిర్మాణానికిలి 6705 కోట్లు,బీసీల సంక్షేమానికిలి సబ్ ప్లాన్ ద్వారా బడ్జెట్ లో రూ.47,456 కోట్లు కేటాయించి పెద్ద పీట వేశారు. అలాగే ఎస్సీ, ల సంక్షేమానికి 20281 కోట్లు ఎస్టీ, సంక్షేమానికి 8159 కోట్లు, మైనార్టీ వర్గాల అభ్యున్నతికిలి రూ.5434 కోట్లు , మహిళ శిశుసంక్షేమం దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమం కోసం 4432 కోట్లు , నైపుణ్య అభివృద్ధి శిక్షణలి కోసం 1228 కోట్లు , జల జీవన్ మిషన్ కు2800 కోట్లు ,రాష్ట్ర అభివృద్ధికి ఈ బడ్జెట్ లో చక్కని బాటలు వేశారు. బీసీ ఆదరణ పథకం అమలకులి 1000 కోట్లు కేటాయించారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కు 27,518 కోట్లు రోడ్లు నిర్మాణం వాటి మరమ్మతులకు 4220లి కోట్లు .అమరావతి రాజధాని నిర్మాణానికి 6000 కోట్లు కేటాయించారుమొత్తం పూర్తి బడ్జెట్ 3,22,359 కోట్లు .ఇది అతి పెద్ద తొలి సారి రాష్ట్ర పూర్తి బడ్జెట్ .ఈ కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి,రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మంచి బడ్జెట్ రూపొందించినందుకు ముఖ్యమంత్రికి, ఆర్థిక మంత్రికి ,ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజల తరపున ,పుట్టపర్తి నియోజవర్గ ప్రజల తరపున పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఈ సందర్భంగా ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పురోగతి లక్ష్యాల సాధనకు అధికారులు కృషి చేయాలి



జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

**బాపట్ల - నవభూమి:** అభివృద్ధి కొరకు ప్రభుత్వం నిర్దేశించిన అంశాలలో పురోగతి లక్ష్యాల సాధనకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. డి ఆర్ సి సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు తీరుపై సంబంధిత శాఖల అధికారులతో శుక్రవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. ఉద్యానవన పంటల సాగు విస్తీర్ణం పెంపుపై నూరు శాతం లక్ష్యాలు చేరుకుని బాపట్ల జిల్లా రాష్ట్రంలోనే ద్వితీయ స్థానం సాధించడం అభినందనీయమని కలెక్టర్ అన్నారు. 50వేల 965 ఎకరాలలో ఉద్యాన పంటల సాగు జరుగుతుందన్నారు. 46 వేల మంది రైతులు 15 రకాల ఉద్యాన పంటలను సాగు చేస్తున్నారన్నారు. బాపట్ల జిల్లాలో అదనంగా 237 ఎకరాలలో సాగు విస్తీర్ణం పెంచాలని ప్రభుత్వం లక్ష్యాలను నిర్దేశించిందన్నారు. ఆ లక్ష్యాలను చేరుకోవడంతో బాపట్ల జిల్లా రెండో స్థానంలో నిలిచిందన్నారు. 7,700 మంది మిర్చి రైతులకు మిర్చి పంటలపై అవగాహన కల్పించి, ముందస్తు జాగ్రత్త చర్యలపై శిక్షణ ఇవ్వాలని సూచించారు. రైతులను చైతన్య పర్చాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలన్నీ 5 స్టార్ ర్యాంకులు ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు జిల్లాలో 1,430 పాఠశాలలు ఉండగా 18 అంశాలలో పరిమితులను ప్రభుత్వం నిర్దేశించిందన్నారు. విద్యాబోధనతోపాటు మౌలిక సదుపాయ కల్పనలో అన్ని పాఠశాలకు 5 స్టార్ ర్యాంకింగ్ ఉండాలన్నారు. నాలుగు స్టార్ ల ర్యాంకింగ్ పొందిన పాఠశాలలు జిల్లాలో 150 ఉన్నాయన్నారు. మిగిలినవి ఆ స్థాయిలోకి చేరేలా అధికారులు కృషి చేయాలన్నారు. అపార్ ఐడి నమోదులో రాష్ట్రంలోనే బాపట్ల జిల్లా 14వ స్థానంలో నిలిచిందన్నారు. విద్యార్థుల నమోదు వేగంగా పెంచాలన్నారు. మాతృ మరణాల నివారణకు వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. 2024 సంవత్సరంలో 43.14శాతం మాతృ మరణాలు జిల్లాలో నమోదు కాగా, శిశు మరణాలు 4.31 శాతం నమోదు అయ్యాయన్నారు. మాతృ, శిశు మరణాల నివారణపై వైద్యాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. డెంగ్యూ నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. డెంగ్యూ కేసులు నమోదు కాగానే తక్షణమే ఆ ప్రాంతాలలో పారిశుధ్య కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని ఆదేశించారు. వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో నడిచే వైద్యశాలల్లో ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు వైద్య సేవలు ప్రజలకు అందించాలన్నారు. డయాలసిస్ కేంద్రాల ఏర్పాటుపై ప్రభుత్వానికి నివేదిక పంపాలన్నారు. కుష్టు వ్యాధి సర్వేలో 14.55 లక్షల మందిని పరిశీలించగా 12 కేసులు నమోదయాయ్యన్నారు. వారికి ప్రత్యేక వైద్యం అందిస్తున్నట్లు చెప్పారు. ఎన్ సి డి సి సర్వే వేగంగా చేయాలన్నారు. 643 హెల్త్ పింఛన్ల విచారణ పూర్తి కాగా 340 మందికి ధ్రువీకరణ పత్రాలు ఇచ్చామని, మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయన్నారు. దివ్యాంగుల పింఛన్ పొందేవారు 24,000 మంది ఉండగా, 16 వేల మంది పింఛన్లను విచారించి ధ్రువీకరించామన్నారు. ప్రభుత్వ వైద్యశాలల్లో మెరుగైన వైద్యం ప్రజలకు అందేలా వైద్యులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలు పాటించడమే ప్రామాణికమని ఆయన వివరించారు. ఈ సమావేశంలో సి పి ఓ శ్రీనివాస్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ, ఏపివివిపి కోఆర్డినేటర్ డాక్టర్ శేషు కుమార్, ఉద్యానవన శాఖ ఏడి జెన్నమ్మ, పరిశ్రమల శాఖ జిఎం రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్లపట్టాల మంజూరులో జాప్యమెందుకు..?



**బద్వేలు-నవభూమి** :పేదలు గుడిసెలు వేసుకుని జీవిస్తుంటే వారికి ఇంటిపట్టాలు మం జూరు చేయడంలో జాప్యమేమిటని సీపీ ఐ జిల్లకార్యవర్గ సభ్యుడు సుబ్బారెడ్డి ప్రశ్నించారు. భాకరాపేట సమీపంలో సీపీఐ కాలనీవాసులు తమకు ఇంటిప ట్టాలు మంజూరు చేయాలని కోరుతూ చేపట్టిన రిలే నిరాహారదీక్షలు గురువారం ఏడో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ శ్మశానానికి కాలనీకి సంబంధంలేకున్నా పేదలు ఇక్కడ నివాసం ఉండకూడదని కొందరు గొడవలు సృష్టించారన్నారు. కార్యక్రమంలో దళిత వేదిక జాతీయ నేత రెడ్డన్న, సీపీఐ జిల్లా సమితి సభ్యులు పడిగె వెంకటరమణ, ఓబయ్య, యోహాను దీక్షల్లో సీపీఐ రూరల్ కార్య దర్శి నాగదాసరి ఇమ్మానుయేల్, సుబ్బారెడ్డి, ప్రసాద్, రామక్క, అంజనమ్మ పాల్గొన్నారు.ఇంటిపట్టాలు ఇవ్వకుంటే ఉద్యమాలు ఉధృతం పేదలకు పట్టాలు ఇవ్వకుంటే ఉద్యమాలను ఉ?ధృతం చేస్తామని జిల్లా సీపీఐ కార్యవర్గ సభ్యుడు రామయ్య అన్నారు. పీపీకుంట వద్ద ఇంటిపట్టాల కోసం నిరాహారదీక్ష శిబిరం వద్ద బాధితులను గురువారం కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదల జోలికి వస్తే ఎన్ని అక్రమ కేసులు పెట్టినా జైలుకు పంపించినా ఎన్ని నిర్బంధాలు పెట్టినప్పటికీ ఇంటిపట్టాలు, మౌలిక సదుపా యాలు దక్కేంత వరకు అవిశ్రాంత పోరాటం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు వీరశేఖర్, భూపోరాట కమిటి కన్వీనరు పీవీ రమణ, కార్యదర్శి వెంకటయ్య, సహాయ కార్యదర్శి ఓబులేసు, సభ్యుడు ఓబులమ్మ పాల్గొన్నారు.

## పీజీఆర్ఎస్‌లు సత్వరం పరిష్కరించాలి

**ప్రొద్దుటూరు-నవభూమి :** ప్రజా ఫిర్యా దులు (పీజీఆర్ఎస్) పెం డింగ్ లేకుండా ఎప్పటి కప్పుడు పరిష్కరించాలని జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ రెవెన్యూఅ?ధికారు లను హెచ్చరించారు. గురు వారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో రెవెన్యూ అధికారులు సిబ్బందితో ఆర్డీవో సాయిశ్రీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్బంగా ఆమె మాట్లాడుతూ ప్రొద్దుటూరులో 207 పీజీఆర్ఎస్‌లకు ఇంకా 101 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని ఎందుకుక్లియర్ చేయలేకపోయారో వీఆర్వోలను విచారించారు. గ్రామాల్లోకి వెళ్ళినప్పుడు గానీ కార్యాలయంలో ఉన్నప్పుడు గానీ ప్రజలతో అధికారులు మార్యదపూర్వకంగా నడుచుకోవాలన్నారు. సమీక్షలో తహసీ ల్దారు గంగయ్య, డీటీలు సాయినాథ్ రెడ్డి, సుదర్శన ,అజయ్‌బాబు, ఆర్ఐ నాగమోహన రెడ్డిలు పాల్గొన్నారు.

## విద్యుత కాంతులతో శైవక్షేత్రాలు

**ప్రొద్దుటూరు-నవభూమి :** మహాశివునికి ప్రీతికరమైన శివరాత్రి పర్వదినం సందర్బంగా పట్ట ణంలోని అగస్తేశ్వరస్వామి ఆలయం రామేశ్వరంలోని ముక్తి రామలింగేశ్వర స్వామి ఆలయం పెన్నా తీరంలోని అమృతేశ్వర స్వామి ఆలయాలు విద్యు త కాంతులతో మెరుస్తున్నాయి. భక్తు లకు ఇబ్బంది లేకుండా ఆలయ నిర్వహ ణ ఏర్పాట్లు చేశారు. బుధవారం తెల్లవారుజాము నుంచి అగస్తేశ్వర స్వామి ఆలయంలో సుప్రభాత సేవ మహన్యాన పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం శివపార్వతుల కల్యాణం రామేశ్వరంలోని ముక్తి రామలింగేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారికి విశేష పూజ లు నిర్వహించనున్నారు. మధ్యాహ్నం భక్తులకు అన్న ప్రసాదం ఉంటుందన్నారు. స్థానిక పాతూరులో లక్ష్మీమాదవరాయస్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని ఆలయ చైర్మన్ బెల్లం సుబ్బారా యుడు తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా భీమేశ్వరస్వామి, పార్వతిదేవి ఉత్సవాల ను ఘనంగా నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. బుధవారం తెల్లవారు జాము నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు ,సాయంత్రం ఐదు గంటలకు పార్వతి భీమేశ్వ రస్వామి కల్యాణం జరుతుందని, అనంతరం అన్నప్రసాద వితరణ ఉంటుందని సుబ్బారాయుడు తెలిపారు. మండలంలోని ముక్కొండ మల్లేశ్వరుడు, భైరవకోనలో మొండి భైరవుడు,గణపతి నగర్‌లోని శివాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆయా ఆలయాల నిర్వాహకులు తెలిపారు.

# గోడను నిర్మించేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేయండి

- ◆ డంపింగ్ యార్డ్ వ్యర్థాల నిర్వహణ పనులను పర్యవేక్షించిన మేయర్ స్రవంతి జయవర్ధన్
- ◆ అధికారులను ఆదేశించిన మేయర్ స్రవంతి జయవర్ధన్





**నెల్లూరు,ఫిబ్రవరి 28,(నవభూమి)::** నెల్లూరు నగరంలోని అల్లీపురం డంపింగ్ యార్డును మేయర్ స్రవంతి జయవర్ధన్ శుక్రవారం సందర్శించి వ్యర్దాల నిర్వహణ పనులను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అల్లీపురం డంపింగ్ యార్డ్ చుట్టూ ఉన్న ప్రహరీ గోడ కొంత మేరకు దెబ్బతిని కూలిపోయున్నందున,శిధిలమైన చోట అవసరమైన మేరకు గోడను నిర్మించేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని మేయర్ స్రవంతి జయవర్ధన్ అధికారులను ఆదేశించారు.నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్ల నుంచి చెత్త సేకరణ వాహనాల ద్వారా ఇంటింటి నుంచి సేకరిస్తున్న వ్యర్థాలను అల్లీపురంలోని డంపింగ్ యార్డ్ కు ప్రతిరోజు తరలిస్తారని తెలిపారు.నెల్లూరు నగరంలోని అన్ని డివిజన్ల నుండి తడి - పొడి వ్యర్థాలను విడివిడిగా సేకరించి ప్రతిరోజు దాదాపు 300 టన్నుల వ్యర్థాలను డంపింగ్ యార్డ్ కు తరలించి అక్కడినుంచి దొంతాలి యార్డుకు తరలిస్తారని వివరించారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కూడా పారిశుద్య పనుల నిర్వహణమీద ప్రత్యేక దృష్టి సారించి ఇందులో భాగంగా పెద్ద ఎత్తున పారిశుద్య పనులకు నిధులు కేటాయించారని తెలిపారు.నగరపాలక సంస్థ పరిధిలో క్రమం తప్పకుండా పారిశుధ్య పనులను ఎప్పటికపుడు పర్యవేక్షిస్తూ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేస్తున్నామని మేయర్ తెలియజేసారు.వ్యర్ధాలను డంపింగ్ యార్డ్ కు తరలించే క్రమంలో వాహనాల పైన తప్పనిసరిగా వలలను కప్పి ఉంచి వ్యర్ధాలు రోడ్లపై పడకుండా తగిన జాగ్రత్త చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని సిబ్బందికి మేయర్ సూచించారు.డంపింగ్ యార్డ్ ప్రవేశంలో వాహనాలు ప్రణాళికబద్ధంగా రవాణా అయ్యేలా జాగ్రత్తలు తీసుకొని,ట్రాఫిక్ అంతరాయాలు కలుగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని మేయర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఘుగర్ ఫ్యాక్టరీని ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం విఫలం

- ◆ అసెంబ్లీలో ఫ్యాక్టరి సమస్యలుపై చర్చ జరిపి ఫ్యాక్టరి ఆధునీకరణకు బడ్జెట్‌లో నిధులు కేటాయింపులు చేయాలి.సిపిఎం

**మాడుగుల ఫిబ్రవరి 28 నవభూమి :** గోవాడ ఘుగర్ ఫ్యాక్టరి ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫమైయిందని,ఘుగర్ ఫ్యాక్టరి సమస్యలు పై అసెంబ్లీలో తక్షణమే చర్చ జరపాలని , ఫ్యాక్టరీ ఆదునికరణ కు బడ్జెట్ లో నిదులు కేటాయింపులు చేయాలని రెండు నియోజక వర్గాలకు చేందిన వేలాది మంది రైతులను ఆదుకోవాలని శుక్రవారం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి వెంకన్న డిమాండ్ చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 24 వేల మంది రైతులు వందలాది మంది కార్మికులు కష్టం తో నడిచే ఫ్యాక్టరి ఇప్పుడు ఏడు,ఎనిమిది, వేల మందికి మించి చెరుకు సాగు చేయడం లేదన్నారు. ఈ సంవత్సరం రైతులకు పూర్తిగా భకాయిలు చెల్లి స్తారని గ్యారంటీ లేదని తెలిపారు.అయిన రైతులు తప్పని పరిస్థితిలలో ఫ్యాక్టరికి చేరుకు వెస్తున్నారని తెలిపారు ఫ్యాక్టరి యాజమాన్యం నిర్లక్ష్య ధోరణితో సక్రమంగా ఫ్యాక్టరి క్రషింగ్ నడిపే పరిస్థితి కనించడం లెదన్నారు. దీంతో రైతులు రోడ్డు ఎక్కి అందోళన చేయవలసిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.ఫ్యాక్టరి రైతులు పరిస్థితి రోజు రోజుకు అద్వాన్నంగా తయారు అవుతుందని ఆవేదన వ్యక్తంచేశారు.కష్టాల్లో ఉన్న రైతులను కార్మిలను ఆదుకోవసింది పోయి అదికారంలో ఉన్న కూటమి నాయుకులే ఫ్యాక్టరి సక్రమంగా నడపకపోతే రైతులు కార్మికుల సమస్యలు పట్ల మొసలి కన్నీరు కారుస్తూ ఉద్యమాలు చేపడుతామని రైతులను మోసం చేసే ప్రయత్నం చేసారని అగ్రహారం వ్యక్తం చేశారు.ఎన్నికలు హమిల్లో అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సిఎం రమేష్ జిల్లా లోని అన్ని ఘుగర్ ఫ్యాక్టరిలు ఆదునికరి స్తామని పూర్వ వైభవం తీసుకువస్తామని రైతులను ఆదుకుంటామని రైతులు ఓట్లు తో గెలిచి ఇప్పుడు నోరు మెదపడం లెదన్నారు. ఇప్పుడు కూటమిలో భాగస్వామ్యం పక్ష మైన చోడవరం జనసేన ఇన్ చార్జి పి వి యస్ ఎన్ రాజు రైతులను మరోసారి మోసం చేయాలని చూసారని తెలిపారు.ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి ఘుగర్ ఫ్యాక్టరి సమస్యలు తీసుకోని వెళ్లి పరిష్కారం చేస్తామని మొన్నటి వరకు పవన్ కల్యాణ్ కు సమస్యలు తెలియ జేసినట్లు పవన్ కల్యాణ్ సానుకూలంగా స్పందించినట్లు ప్రకటనలు చేసి ఇప్పుడు రైతులు సమస్యలు పరిష్కరించాలని లేదంటే ఉద్యమాలు చేస్తామని ప్రకటనలు చేసారని తెలిపారు.మరోవైపు బిజెపి బాగస్వామ్య పక్ష రైతు సంఘాలు ఘుగర్



ఫ్యాక్టరి నీ ఆదుకోవాలని రైతులకు న్యాయం చేయాలని ప్రకటనలు చేసారని తెలిపారు.అంటే అదికారం లో ఉన్నది వారె! ఉద్యమాలు చేస్తున్నది వారె? పరిష్కారం చేయాలని రైతులను మోసం చేసె విధంగా ప్రకటనలు చేస్తున్నది వారేనని అన్నారు.రైతులు అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకోని రైతులను మోసం చేయాలని కూటమి నాయకులు ప్రయత్నం చేసారని తెలిపారు.రైతులు అన్న రైతులు సమస్యలు అన్న ప్రభుత్వానికి లెక్కె లెదన్నారు.గత సంవత్సరం చేరుకు వేసిన రైతులకు నెలలు తరబడి పని చేసిన కార్మికులకు ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో భకాయి చెల్లించడాని అతిగతి లెదన్నారు. రోజులు తరబడి రైతులు ఫ్యాక్టరి బైట చేరుకు బండ్ల తో నిద్ర హరాలు మానెసి పడిగాపులు కాయవలసిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.చివరికి గురువారం రైతులు రోడ్డు ఎక్కి అందోళన చేయవలసిన పరిస్థితి ఎర్పడిందని తెలిపారు.ఇప్పటికైనా కూటమి నాయకులు నాటకాలు కట్టి పెట్టి రైతు కార్మికులు సమస్యలు పరిష్కరించాలని రైతులకు ఇచ్చిన హమి ప్రకారం ఫ్రాక్టరిని ఆదునికరించి పూర్వ వైభవం తీసుకురావాలని లేదంటే రైతులు అగ్రహనికి కూటమి ప్రభుత్వం గురి కాక తప్పదని తెలిపారు.వెంటనే అసెంబ్లీ సమావేశాల్లో ఘుగర్ ఫ్యాక్టరి సమస్యలు చర్చ జరిపి ఫ్యాక్టరి ఆదునికరణ కు బడ్జెట్ లో నిదులు కెటాంపులు చేయాలని వెంకన్న డిమాండ్ చేసారు.

# అంకెల గారడీగా ఏపీ బడ్జెట్

**బాపట్ల - నవభూమి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడీలా ఉందని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ విమర్శించారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్‌పై సింగరకొండ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు సూపర్ సిక్స్ పథకాలకు అరకొరగా కేటాయించారన్నారు. మహిళలకు తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి రూ.15 వేలు నిరుద్యోగ భృతి రూ.3 వేలు, రైతులకు రూ.20 వేలు భరోసాకు పూర్తిస్థాయిలో కేటాయింపులు చేయలేదన్నారు. రాష్ట్రంలో 81 లక్షల మంది విద్యార్థులు ఉండగా రూ.12 వేల కోట్లు అవసరం కాగా రూ.9,400 కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. మహిళలకు ఉగాది నుంచి అమలు చేస్తామని చెప్పిన ఉచిత బస్సుల హామీ ఏమైందని ప్రశ్నించారు. రైతులకు సరైన కేటయింపులు లేవని మభ్య పెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుకు చిత్తశుద్ధితో పనిచేయాలని సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారం చేపట్టి రాష్ట్ర



ప్రజలను పూర్తిగా మోసం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్ మోసం వంచనకు నిలువుటద్దం అని అభిప్రాయపడ్డారు.

# రెవిన్యూలో ఐవీఆర్ఎస్ వణుకు

## అర్జిదారుల నుంచి అభిప్రాయాలను స్వీకరిస్తున్న ప్రభుత్వం

## గతంలో పోలిస్తే తగ్గిన లంచాల బెడద

## రెవిన్యూ సదస్సులో వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించకపోవడంతో వరికుంట్ల విఆర్వో జాస్విన్ సస్పెండ్



**కాశినాయన ఫిబ్రవరి 28 ( నవభూమి )** :ప్రభుత్వము అందిస్తున్న సేవలు ఎలా ఉన్నాయి ? సకాలంలో సమస్యలు పరిస్కరిస్తున్నారు లేదా ? అని కూటమి సర్కార్ ఎప్పటికపుడు తెలుసు కుంటుంటుంది. గతంలో ప్రజా ప్రతినిధులు నాయకులు పని తీరుపై మాత్రమే ఐ వీ ఆర్ ఏస్ ద్వారా పరిశీలిస్తుండగా ఇప్పుడు కూటమి ప్రభుత్వం పౌర సేవలపై దృష్టి సారించింది. దీంతో అన్ని శాఖల్లోని అధికారులు సిబ్బంది అప్రమత్తం అయ్యారు. నిత్యం ప్రజలతో మమేకమై రెవిన్యూ యంత్రాంగమైతే ఉలిక్కి పడింది. విఆర్ ఏ మొదలు తహసీల్దార్ వరకు జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు.రెవిన్యూ సదస్సులో వచ్చిన అర్జీలను సకాలంలో పరిస్కరించక పోవడంతో వరికుంట్ల విఆర్వో జాస్విన్ సస్పెండ్.మండలంలోని వరికుంట్ల వీఆర్వో జాస్విన్ విధుల పట్ల నిర్లక్ష్యము రైతుల దగ్గర నుంచి వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించపోవడం , రెవిన్యూ సదస్సులో వచ్చిన వినతులను నిర్లక్ష్యం చేయడంతో చాల మంది రైతులు భూములు ఆన్ లైన్ చేయమిని అర్జి ఇచ్చిన వారాల తరబడి కార్యాలయాల చుట్టు తిప్పుకుంటున్నారు. అనే ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ ఉన్నత అధికారులు సస్పెండ్ చేసినట్లు మండల తహశీల్దార్ వెంకట సుబ్బయ్య తెలిపారు. పని చేస్తాం . . .డబ్బులు వద్దులే !ప్రభుత్వము ముమ్మరంగా ఐవీ ఆర్ ఎస్ వేదికగా అభిప్రాయాలు సేకరిస్తున్న కొందరు రెవిన్యూ సిబ్బందిలో భయం పట్టుకుంది . పని చేస్తాం డబ్బులు వద్దులే అనే సమాదానము ఇస్తున్నారు. మండలంలో కొంత మంది వీఆర్వోలు విచ్చల విడిగా లంచాలు వసూలు చేస్తుండగా ఇప్పుడు వారి తీరులో కొంత మార్పు వచ్చిందని రెవిన్యూ సిబ్బందే చెబుతున్నారు.

# సర్వే పూర్తయ్యేనా?

**అనంతపురం-నవభూమి** :సూక్ష్మ, చిన్న, మధ్యతరహా (ఎంఎసఎంఈ) పరిశ్రమల సర్వే సకాలంలో పూర్తి చేస్తారో..? లేదో.. అర్థంకాని పరిస్థితి నెలకొంది. పారిశ్రామికవేత్తలు, వ్యాపారుల వివరాలు సర్వేలో నమోదు చేయడం ద్వారా ప్రభుత్వ పథకాల లబ్ధిపొందే అవకాశం ఉంది. ఈ మేరకు గతేడాది నవంబరు ఆఖరు వారంలో ఎంఎసఎంఈ సర్వేకి శ్రీకారం చుట్టారు. ఈ ఏడాది జనవరి ఆఖరుకు పూర్తి చేయాలని తొలుత గడువు విధించారు. అప్పటికి కేవలం 37.26 శాతం యూనిట్లపై సర్వే చేశారు. ఫిబ్రవరిలో ఇప్పటిదాకా 44.75 శాతం యూనిట్లపై సర్వే చేశారు. ఈ నేపథ్యంలో మార్చి 5వ తేదీలోగా సర్వే పూర్తిచేయాలని జిల్లా ఉన్నతాధికారులు ఆదేశించారు. ఆరు రోజులే గడువు ఉంది. ఇప్పటిదాకా పలు ప్రాంతాల్లో సర్వే ఆశించిన స్థాయిలో ముందుకు కదలడం లేదు. ఆయా ప్రాంతాల్లోని కొందరు సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యంతోపాటు సంబంధిత ఉన్నతాధికారుల పర్యవేక్షణాలోపమూ ఇందుకు కారణమన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా యంత్రాం గం ప్రత్యేక దృష్టి సారించకపోతే లక్ష్యాన్ని చేరుకోవడం కష్టమనే వాదనలు వినిపిస్తున్నాయి. మరి ఏ మేరకు ఉన్నతాధికారులు దృష్టి సారిస్తారో వేచిచూడాల్సిందే. 39,269 యూనిట్ల సర్వే జిల్లావ్యాప్తంగా 87,756 సూక్ష్మ, చిన్న, మధ్యతరహా యూనిట్లను సర్వే చేయాల్సి ఉంది. ఇప్పటిదాకా 39,269 యూనిట్లను (44.75 శాతం) మాత్రమే సర్వే చేశారు. ఇందులో 27,044 యూనిట్లు వర్కింగ్‌లో ఉన్నట్లు గుర్తించారు. మిగిలినవి నాట్ వర్కింగ్ అని తేల్చారు. పలు ప్రాంతాల్లో సచివాలయ సిబ్బంది సర్వే చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నట్లు సమాచారం. మరికొన్ని చోట్ల వ్యాపారులు సహకరించపోవడంతో ఆశించిన స్థాయిలో ప్రక్రియ ముందుకు సాగడంలేదని తెలిసింది. వ్యాపారుల ఆధార్, పాన, జీఎసటీ, టర్నోవర్ ఇతర వివరాలు అడుగుతుండటంతో వాటిని ఇస్తే ఏమవుతుందోనన్న అనుమానంతో వ్యాపారులు జంకుతున్నట్లు సమాచారం. సర్వే మూలంగా కలిగే ప్రయోజనాలపై క్షేత్రస్థాయిలో వ్యాపారులకు తెలియజేయడంలో సంబంధిత అధికారులు శ్రద్ధ పెట్టకపోవడంతోనే ఈ పరిస్థితి తలెత్తిందన్న వాదనలు వినిపిస్తున్నాయి.

# ఎంపిడిఓ సుబ్బరాజు సేవలు మరువలేనివి

◆ ఘనంగా ఎంపీడీఓ పదవీ విరమణ కార్యక్రమం ◆ సుబ్బరాజు శేషజీవితం బాగుండాలని ఆకాంక్షించిన వక్తలు
◆ హాజరైన ప్రముఖులు◆ పదవీ విరమణ పొందిన ఎంపీడీఓకు వేద పండితుల మంత్రోచ్ఛరణలతో వీడ్కోలు







**కౌతాళం, ఫిబ్రవరి28(నవభూమి):** కౌతాళం ఎంపిడిఓ సుబ్బరాజు సేవలు మరువలేనివని వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు దేశాయి ప్రహ్లాద చారి , టిడిపి సీనియర్ నాయకులు ఉల్లిగయ్య, ఎంపీపీ అమ్రేష్ , ఉరుకుంద దేవస్థానం సహా కమిషనర్ మేడిపల్లి విజయరాజు , తెలుగు యువత నాయకులు సతీష్ నాయుడు , తెలుగుదేశం జిల్లా కార్యదర్శి వెంకటపతి రాజు, సర్పంచ్ పాల్ దినకర్ పేర్కొన్నారు.శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీ సుబ్బరాజు పదవి విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సుబ్బరాజు దంపతులను పూలమాలలు, శాలువాలు వేసి నాయకులు, అధికారులు ఘనంగా సన్మానించారు. ఉరుకుంద దేవస్థానం సహా కమిషనర్ మేడిపల్లి విజయరాజు ఆధ్వర్యంలో పదవీ విరమణ పొందిన ఎంపీడీఓకు వేద పండితుల మంత్రోచ్ఛరణలతో వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా ఆయా పార్టీ నాయకులు , అధికారులు మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అందించడంలో ఎంపిడి సుబ్బరాజు కృషి ఎంతో ఉందన్నారు. మండల ప్రజలకు అధికారులకు, ప్రజాప్రతినిధులకు అందుబాటులో ఉండి సహాయ, సహకారాలు అందించారని తెలిపారు. అధికారులకు పదవీ విరమణ సర్వ సాధారణమన్నారు. వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పిఏ వెంకటరామిరెడ్డి , సర్పంచ్ గుర్నాథ్ రెడ్డి , సర్పంచ్ బుచ్చిరాయుడు , ఆలయ ప్రధాన అర్చకులు , ఈరప్ప, నాగరాజ్ స్వామి , పంచాయతీరాజ్ శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి , ఆలయ సూపర్డెంట్ వెంకటేష్ , ఏవో సత్తన్న , ఏపీఓ బజారప్ప , డాక్టర్ రాజనంద్ , వైసీపీ సుబ్బరాజు , మాజీ ఎంపిటిసి చౌదరి బసవ, అమ్మవాలి ,అద్దాల శ్రీరామ్ , వైస్ ఎంపీపీ బుజ్జి స్వామి , కో ఆప్షన్ నెంబర్ బాబు , ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది సలీం , ఎనర్జీ సిబ్బంది , సర్పంచులు ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# అంకిత భావంతో పోలీసు శాఖకు అందించిన సేవలు చిరస్మరణీయం







**బాపట్ల -నవభూమి :** అంకిత భావంతో పోలీసు శాఖకు అందించిన సేవలు చిరస్మరణీయమని అడిషనల్ ఎస్పీ టి.పి. విఠలేశ్వర్ పేర్కొన్నారు. ఫిబ్రవరి నెలాఖరున పదవీ విరమణ పొందిన పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ తుషార్ డూడి  ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందచేశారు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ కుటుంబ జీవితాన్ని త్యాగం చేసి నిబద్ధతతో విధులు నిర్వహించి పోలీసు శాఖకు విశేష సేవలు అందించి శుక్రవారం పదవి విరమణ పొందుతున్నందున పోలీస్ శాఖ తరపున కృతజ్ఞతలు తెలిపారు. పదవి విరమణ అనంతరం విశ్రాంత జీవితాన్ని కుటుంబంతో ప్రశాంతంగా గడపాలని, ఆరోగ్యంపై దృష్టి సారించాలని సూచించారు. పదవీ విరమణ పొందిన వారికి రావాల్సిన అన్ని రకాల ప్రయోజనాలు త్వరగా వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. పదవీ విరమణ పొందినప్పటికీ మీరు పోలీస్ కుటుంబ సభ్యులేనని, ఎలాంటి సమస్య ఉన్నా, ఎప్పుడైనా తమ దృష్టికి తెస్తే పరిశీలించి పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.జూనియర్ అసిస్టెంట్ గా బాపట్ల డిపిఓ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న మువ్వ సాయిబాబా 1993వ సంవత్సరంలో ఆఫీస్ సబార్డినేట్ గా పోలీస్ శాఖలోకి ప్రవేశించి ఒంగోలు పిటిసి నందు, ఒంగోలు డిపిఓ నందు విధులు నిర్వహించారు. 32 సంవత్సరాల పాటు పోలీస్ శాఖకు విశేష సేవలు అందించి జూనియర్ అసిస్టెంట్ గా బాపట్ల డిపిఓ నందు విధులు నిర్వహిస్తూ శుక్రవారం పదవి విరమణ పొందారు. బాపట్ల ఏఆర్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న పాతూరి వీరస్వామి 1991లో ఏపీఎస్పీ కానిస్టేబుల్ గా పోలీస్ శాఖలోకి ప్రవేశించారు. హైదరాబాద్ ఫస్ట్ బెటాలియన్ లో విధులు నిర్వహించి కన్వర్షన్ పై ఒంగోలు లోనే ఏఆర్ విభాగానికి బదిలీ అయినారు. బాపట్ల జిల్లా నూతనంగా ఏర్పడిన అనంతరం బాపట్ల ఏఆర్ విభాగమునకు కేటాయించిబడినాడు. 34 సంవత్సరాల పాటు పోలీస్ శాఖకు విశేష సేవలు అందించి హెడ్ కానిస్టేబుల్ స్థాయిలో శుక్రవారం పదవీ విరమణ పొందారు.ఈ కార్యక్రమంలో ఏవో శ్రీనివాసరావు, ఏఆర్ డి.ఎస్.పి విజయ సారధి, బాపట్ల డిఎస్పి రామాంజనేయులు, ఇతర పోలీసు అధికారులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మట్టి తవ్వకాలను అడ్డుకున్న చంద్రదండు



**పుట్లూరు-నవభూమి:** ఎ.కొండాపురం శివారులోని కొండప్రాంతంలో మట్టి తవ్వకాలను సర్పంచు వనజమ్మ ఆధ్వర్యంలో చంద్రదండు నాయకులు గురువారం అడ్డుకున్నారు. ఎక్స్‌కవేటర్లు, టిప్పర్లను నిలిపివేశారు. మట్టి అక్రమ తవ్వకాలతో ఎ.కొండాపురం, అరకటవేముల, సూరేపల్లి గ్రామాల పరిధిలో కొండలు కనుమరుగు అవుతున్నాయని చంద్రదండు రాష్ట్ర అధ్యక్షుడు ప్రకాషనాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయని అన్నారు. తవ్వకాలు కొనసాగితే కొండపై ఉన్న కొండమీదరాయుడు స్వామి కూడా కనుమరుగయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గాలిమరలు కూడా కూలిపోయే ప్రమాదం ఉందని అన్నారు. అనుమతుల పేరిట కొందరు ఇష్టానుసారం తవ్వుకుంటూ సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. మరికొందరు అక్రమంగా తవ్వుతున్నా అధికారులు స్పందించకపోవడం దారుణమని అన్నారు. మట్టి తవ్వకాలకోసం ముందుగా గ్రామసభలు పెట్టి ప్రజాభిప్రాయం సేకరించాల్సి ఉన్నా, అధికారులు పట్టించుకోలేదని అన్నారు. ఇప్పటికైనా అక్రమ మట్టి తవ్వకాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న ఆర్డీఓ కేశవనాయుడు, తహసీల్దారు శేషారెడ్డి, ఎస్ఐ వెంకటనరసింహం సంఘటనా స్థలానికి చేరుకున్నారు. కాంట్రాక్టర్‌కు కేటాయించిన సర్వే నంబరును పరిశీలించారు. అనుమతులు లేనిచోట తవ్వుతుంటే ఏం చేస్తున్నారని సిబ్బందిపై ఆర్డీఓ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటాయించినచోట మాత్రమే తవ్వకోవాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. మైనింగ్, రెవెన్యూ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. కేటాయించిన విస్తీర్ణం కంటే ఎక్కువ తవ్వితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## వరికి జింక్, పొటాషియం లోపం

**నంబులపూలకుంట-నవభూమి:** జింక్, పొటాషి యం లోపం వల్లే వరి పంట తెగు ళ్ల బారిన పడిందని కదిరి ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ రామసుబ్బయ్య, శాస్త్రవేత్త డాక్టర్ రమేషనాయక్ తెలిపారు. మంగళవారం ఆంధ్రజ్యోతి పత్రికలో 'వదలని పీడ..!' అనే శీర్షికతో కథనం ప్రచురితమయింది. స్పందించిన శాస్త్రవేత్తలు గురువారం మండలంలోని వంకమద్ది ఆయకట్టు చెరువు కింద సాగుచేసిన వరిపంటను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు రైతులతో మాట్లాడుతూ.. వరిపంటకు జింక్, పొటాషియం లోపం ఉందని, దీనిని నివారించకపోతే పంట ఎదుగుదల ఉండదని అన్నారు. పొటాషియం లోపం నివారణకు ఐదు గ్రాముల పొటాషియం నైట్రేట్‌ను లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. జింక్‌లోపం నివారణకు జింక్ సల్ఫేట్ 2గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు. పిలకదశలో ఉన్న సమయంలో ఎకరాకు 50 కిలోల యూరియా వాడాలన్నారు. వెన్నుదశలో 50 కిలోల యూరియా, 25 కిలోల పొటాష్ వినియోగించాలన్నారు. కాండం తొలుచు పురుగు, ఆకుముడత నివారణకు కోరాజిన 0.3ఎంఎల్ లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలని తెలిపారు. రైతులు యాజమాన్య పద్ధతులు పాటించకపోవడంవల్లే చీడపీడలు ఆశించాయని పేర్కొన్నారు. వీరి వెంట వ్యవసాయాధికారి లోకేశ్వర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



## యన్‌టిఆర్ భరోసా పెన్షన్‌లు
# ఇంటి దగ్గర ఉదయం 7గంటల నుండి పంపిణీ చేయాలి

◆ వేసవిలో నీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని ,పరిశుభ్రమైన తాగు నీరు అందించాలి

◆ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్

**బాపట్ల - నవభూమి:** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్ని జిల్లా కలెక్టర్ల తో విజయవాడ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలపై చర్చించి పలు సూచనలు జారీ చేశారు.శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించి పెన్షన్లు, వేసవి కాలంలో త్రాగునీరు ఏర్పాట్లు,ఎం ఎస్ ఎం ఈ సర్వే , ప్రతి నియోజక వర్గం లో ఏం ఎస్ ఎం ఈ పార్కు ఏర్పాటు, సోలార్ విద్యుత్ సంస్థల కొరకు భూమి కేటాయింపు మొదలగు పలు ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలపై సూచనలు చేశారు. జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ మంచి ప్రవర్తనతో పెన్షన్ దారులను గౌరవిస్తూ చెడ్డ పేరు రాకుండా పెన్షన్లు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5-30 వరకూ చెయ్యాలని, మిగిలినవి మరుసటి రోజు చేయాలని,పెన్షన్ దారుల కు ఐ వి ఆర్ ఎస్ సందేశం వినిపించాలని ఆదేశించారు.వేసవిలో నీటి సరఫరా సమస్యలు ఉండకుండా సజావుగా చేయాలని, పరీక్షలు చేసిన క్లోరినేషన్ చేసిన మంచి త్రాగు నీరు ప్రజలకు అందించాలి అని ఆదేశించారు.కలుషిత త్రాగు నీటి వలన అనారోగ్యం పాలు కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రభుత్వము అందచేస్తున్న పథకాల పై సర్వే లో వస్తున్న ఫీడ్ బ్యాక్ ను అనుసరించి సంబంధించిన అధికారులకు సర్వేలో వస్తున్న విషయాలు తెలిపి సరిచేసుకోవాలని ఆదేశాలు ఇవ్వవలసిందిగా కోరారు. ఎం ఎస్ ఎం ఈ సర్వేను జాగ్రత్తగా నిర్వహించాలని మార్చి 15 కు పూర్తి చేయాలని ,సోలార్ విద్యుత్ సంస్థలకు అవసరమైన భూమి కేటాయింపు చేయాలని ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో సిబ్బంది అవకతవకలకు పాల్పడకూడదని ఆయన అన్నారు.పెన్షన్ లబ్ధిదారులతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని, ఇంటికి వెళ్లి పింఛన్ పంపిణీ చేయాలని తెలిపారు. పింఛన్ దారుల నుండి ఐ వి ఆర్ ఎస్ ద్వారా అభిప్రాయం సేకరణ చేయాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తూ ఉండాలని తెలిపారు.బాపట్ల జిల్లాలో సమ్మర్ స్టోరేజీలు వాటి పరిస్థితిపై కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ అధికారిని ఆరా తీశారు. మార్చి 15 లోపు అన్ని సమ్మర్ స్టోరేజ్ లను నీటితో నింపి నివేదిక ఇవ్వాలని అన్నారు. రాబోయే వేసవి కాలంలో ఎక్కడ కూడా నీటి ఎద్దడి లేకుండా చూడాలన్నారు. నీటి సరఫరా లో పైపుల లీకేజీలు పర్యవేక్షించి వాటిని సరిచేయాలన్నారు. ఎక్కడా కూడా నీరు కలుషితం కాకుండా చూసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు నీటి సాంద్రత, క్లోరినేషన్ పరీక్షించుకోవాలన్నారు. జిల్లాలోని నీటిని తరలించుటకు కావలసిన నీటి ట్యాంకులు ఎన్ని కావాలి? ఎంత కాలం కావాలో చూసుకోవాలని మున్సిపల్ కమిషనర్లను ఆయన ఆదేశించారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో ఎక్కడా కూడా నీటి సమస్య లేకుండా చూడాలని ఆయన అన్నారు.ఇంటి వద్ద పని విషయంలో సర్వేపై కలెక్టర్ డిఎల్డిఓ తో ఆరా తీశారు. సర్వే ను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ఇసుక బుకింగ్,దీపం పథకం-11, అన్నా క్యాంటీన్, ఏపీఎస్ఆర్టీసీ బస్సు సౌకర్యం లపై ఐవిఆర్ఎస్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను సరిచూసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు.జిల్లాలోని 6 నియోజకవర్గాలలో ఎం ఎస్ ఎం ఈ పార్కుల ఏర్పాటుకు కావలసిన భూసేకరణ పనులను వేగవంతం చేయాలని రెవెన్యూ డివిజన్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అద్దంకి, చీరాల, పర్చూరు నియోజకవర్గాలలో ఒక్కొక్క ఎం ఎస్ ఎం ఈ పార్క్ ఏర్పాటుకు 50 నుండి 100 ఎకరాల స్థలం ఉండాలన్నారు. డెల్టా ప్రాంతమైనటువంటి వేమూరు, రేపల్లె, బాపట్ల నియోజకవర్గాలలో సుమారు 10 నుండి 15 ఎకరాల భూసేకరణకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. ప్రభుత్వ భూమి అందుబాటులో లేనప్పుడు ప్రైవేటు భూములనైన సేకరించాలని ఆయన సూచించారు. ఎం ఎస్ ఎం ఈ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన అధికారులకు సూచించారు.జిల్లాలో పీఎం కుసుమ కింద సోలార్ పవర్ ప్లాంటేషన్ కొరకు సేకరించిన 28 ఎకరాలకు ఆర్డర్ ప్రతిపాదనలు తయారు చేయాలని ఏపీ సీపీడీసీఎల్ అధికారులను ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు డిఆర్ఓ జి.గంగాధర్ గౌడ్ , బాపట్ల ఆర్డిఓ పి.గ్లోరియా,సిపిఓ శ్రీనివాసరావు,ఎస్సీ ఆర్ డబ్లు ఎస్ అనంతరాజు, గనుల శాఖ అధికారి రాజేష్, పిడి డిఆర్డిఏ పద్మ, పౌరసరఫరాల అధికారి విలియమ్స్, డిపిఓ ప్రభాకర్ రావు, డిఎల్డివో విజయలక్ష్మి, , జిల్లా పరిశ్రమల అధికారి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఓం నమో శివ రుద్రాయ

**బద్వేలు-నవభూమి:** :మహాశివరాత్రి ఉత్సవాలకు శైవక్షేత్రాలు ముస్తాబయ్యాయి. ఆయా ఆలయా లలో భక్తుల సౌకర్యార్థం ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. బద్వేలు నియోజ క పరిధిలోని లంకమల, ఖాజీపేటలోని నాగనా థేశ్వరకోన, మైలవరంమండలంలోని అగస్త్యేశ్వర కోన, జమ్మలమడుగులోని కన్యతీర్థాలకు ఆర్టీసీ వారు ప్రత్యేక బస్సులను నడుపుతున్నారు. బద్వేలు పట్టణానికి 30 కిలోమీటర్ల దూరంలో లంకలమల అభయారణ్యంలో ప్రకృతిమాత ఒ డిలో వెలసిన పుణ్యక్షేత్రం లంకమల శ్రీరాము డు , సీతాదేవి అన్వేషణలో సంచరిస్తూ లంక మలలో ఉన్న శివుని సన్నిధిలో సేద తీర్చుకుని పరమశివుని పూజించడం వలన అక్కడ క్షేత్రం ముక్తి రామలింగేశ్వర క్షేత్రంగా వెలసింది. మహాశివరాత్రి పర్వదినాన వేలాదిమంది భక్తు లతో లంకమల కిటకిటలాడుతుంది. బద్వేలు నుంచి లంకమలకు ప్రత్యేక బస్సులు నిర్వహిస్తున్నట్లు ఆర్టీసీ డీఎం తెలిపారు. లంక మలలో ఎలాంటి సంఘటనలు జరగకుండా ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీఐ నాగభూషణం తెలిపారు. గోపవరం మండ లంలోని మల్లేంకొండేశ్వర స్వామి ఆలయం శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైంది.శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం ఉదయం గుం డం దగ్గర ఉదయం 5 గంటలకు గణపతి పూజ, అభిషేకం ప్రత్యేక పూజలుంటాయి. సాయంత్రం 4 గంటలకు పార్వతి పరమేశ్వర కల్యాణం, మరుసటి రోజు తెప్పోత్సవం తదితర కార్యక్రమాలు ఉంటాయి.ముస్తాబైన నాగనాథేశ్వరుడు ఖాజీపేట లోని నాగనాథేశ్వరుని కోన ను విద్యుత్ దీపాలతో అలంకరించారు.బుధవారం రాత్రి శివపార్వతులకు కల్యాణం నిర్వహించనున్నారు.కొండ కింద భాగంలో ఆర్యవైశ్యులు హరికథ కార్యక్రం ఏర్పాటు చేశారు. భక్తులకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా ఆలయ కమిటీ చైర్మన్ ఆదినారాయణరెడ్డి పర్యవేక్షిస్తున్నారు.జాగారం చేసే భక్తులకు అల్పాహారం కూడా ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఖాజీపేట లోని తీర్థాలకు భక్తులు వెళ్లేందుకు ఎటువంటి ఆటంకాలు కలుగకుండా దారికి ఇరువైపుల కంపచెట్లను తొలగించారు. ఖాజీపేటకు దాదాపు 15 కి.మీ. దూరంలో అడవి ప్రాంతంలో స్వయంభువునిగా శివుడు వెలిశాడు.అగస్త్యేశ్వరస్వామి కోనలో..మైలవరం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్ర మైన అగస్త్యేశ్వరస్వామి కోనలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. శివపార్వతుల కల్యాణంతో పాటు స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా అన్నదాన కార్యక్రమం ఏర్పాట్లు చేశారు. అలాగే సమీపంలోని త్రిమూర్తుల కోనలో రాయలసీమ సేద్యపు ఎద్దుల బండలా గుడు పోటీలు, ట్రాక్టర్ రివర్స్ పందేలు నిర్వ హించనున్నారు. భక్తుల సౌకర్యార్థం జమ్ములమ డుగు ఆర్టీసీ డిపో నుంచి కోనకు ప్రత్యేక బస్సు సర్వీసులను ఏర్పాటు చేశారు.బొందలకుంట బసవేశ్వ ాలయంలో..ముద్దనూరు మండల పరిధి బొందలకుంట బసవేశ్వర ఆలయంలో బుధవారం మహాశివరా త్రి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు. పార్వతీ సమేత బసవేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం,సాయంత్రం బసవేశ్వరస్వామి రథోత్సవం ఉంటుందన్నారు. రథోత్సవంలో కేరళ వారిచే వాయిద్యము, అఘోర,కాంతార,అమ్మవార్ల వేశాధారణలు, భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.చాపాడు వీరభద్రాలయంలో..చాపాడు మండలంలోని అల్లాడుపల్లె వీరభద్ర స్వామి ఆలయంలో జరిగే మహా శివరాత్రి ఉత్స వాలకు దేవస్థానం చైర్మన్ పెరుగు వీరనారా యణ ఈఓ శ్రీనివాసులు పలువురు అధికారు లు ఏర్పాట్లను పూర్తి చేశారు. బుధవారం నుం చి రెండు రోజుల పాటు శివరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. భక్తులు వీరభద్రస్వామిని , భద్రకాళి అమ్మవారిని దర్శించుకొనేందుకు బారికేట్లు, చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు.బాలప్పకోనలో శివపార్వతుల కల్యాణం మండలంలోని ప్రముఖ శైవక్షేత్రం బాలప్పకోనలో మహాశివరాత్రి సందర్భంగా బు?ధవారం ఉద యం 10 గంటల నుంచి శివపార్వతులకు కల్యాణం నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహ కుడు మిట్టాబాలభాస్కర్‌రెడ్డి తెలిపారు. ఈసం దర్భంగా అన్నదానం, భజన కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.